# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,147 | పేజీలు -12 | గురువారం - 26 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


'వందేమాతరం' పాడటం తప్పనిసరి కాదు

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



2లో

"దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరన

## బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శాసనసభలో గందరగోళం.. తప్పుచేస్తేనే క్షమాపణ చెబుతానన్న రాకేశ్ రెడ్డి



2లో

ఢిల్లీ: ఇప్పపువ్వు సారాకు ఇందిరమ్మ పేరు పెట్టవద్దంటూ బీజేపీ శాసనసభ్యుడు పైడి రాకేశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో గందరగోళం చెలరేగింది. బడ్జెట్ పద్దుల చర్చ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలపై మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పపువ్వు సారా అంశంపై శాసనసభలో చర్చ జరిగింది. సారా పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టవద్దని సూచించారు. ఇప్ప సారాకు ఇప్ప టకీలా లేదా మరేదైనా పేరు పెట్టాలని అన్నారు.

## అందుకే పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు: తెలంగాణ మంత్రి



2లో

- పెట్రోల్, డీజిల్ లభ్యత విషయంలో ప్రజలు అపోహలను నమ్మవద్దని కోరారు
- తెలంగాణ రాష్ట్రంలో 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు
- గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు.

## ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు.. రేవంత్ రెడ్డిని ఎదిరించి పోరాటం చేస్తా : జీవన్ రెడ్డి

- ★ రేవంత్ రెడ్డిని కూడా ఎదిరించి పోరాటం చేస్తానం
- ★ ఈ 20 మాసాల్లో పోచారం ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలేంటో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు
- ★ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సొంత పార్లమెంట్ స్థానం సీట్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది
- ★ వేం నరేందర్ రెడ్డి ఎవడు..ఆయన పార్టీకి చేసిన సేవ ఏంది..?
- ★ తన అనుచరులు, మద్దతు దారులతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ..



2

హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. పార్టీ కార్యకర్తల సమక్షంలో తన

# గ్రేటర్ పరిధిలో పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

- 119 అసెంబ్లీ నియోజకవర్గాలు 183కి పెరగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు
- హైదరాబాద్‌తో పాటు సరిహద్దు జిల్లాల్లోనూ అసెంబ్లీ సెగ్మెంట్లు పెరగనున్నాయి
- రాబోయే ఎన్నికల నాటికి రాజధాని నగరంలో కొత్తగా 22 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పటుకానున్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన




2లో


హైదరాబాద్: రాబోయే ఎన్నికల నాటికి రాజధాని నగరం హైదరాబాద్, నగరాన్ని ఆనుకొని ఉన్న ఇరుగుపొరుగు జిల్లాల్లో కొత్తగా 22 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడనున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునరి?వభజన చేసేందుకు నిర్ణయించడంతోపాటు 50 శాతం స్థానాలను పెంచేందుకు కేంద్రం ఓకే చెప్పడంతో రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో 22 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగనున్నాయి. ఈ మేరకు కొత్త నేతలకు అవకాశాలు లభించనున్నాయి. శాసనసభా నియోజకవర్గాలు, లోక్‌సభ స్థానాలు 50 శాతం పెరగనుండటంతో వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుతమున్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలు 183కి పెరగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 2011 జనగణన మేరకు రాష్ట్రంలోని జనాభా దాదాపు 3.52 కోట్లు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు వాస్తవాలు వివరించనున్న కేంద్రం..

### అమిత్ షా ఆధ్వర్యంలో కీలక భేటీ

పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చ జరపాలని పట్టుబడుతున్న విపక్షాలు

ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది



2

## రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి - హరీశ్ రావు సవాల్



2

## పుకార్లు నమ్మొద్దు.. ఇంధన కొరత లేదు: సీపీ సజ్జనార్



2లో

నగరంలో ఇంధన కొరత ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి

ప్రజలు వాస్తవాలను గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

హైదరాబాద్: నగరంలో ఇంధన కొరత ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ తెలిపారు. నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని.. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన సరఫరాపై తలెత్తిన అపోహల నేపథ్యంలో బుధవారం టీజీసీసీలో కలెక్టర్ హరిచందన,

## తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం



2లో

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. సభలో మంత్రి పొన్నం, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. ఇప్పపువ్వు సారా మంచిదే గానీ.. ఇందిరమ్మ పేరు పెట్టకండంటూ రాకేష్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, వాకిటి శ్రీహరి మండిపడ్డారు. రాకేష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్

# నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త : వైఎస్ జగన్


- యుద్ధం పేరు చెప్పి నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతున్నారని చంద్రబాబుపై విమర్శలు
- తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ నేతలతో వైఎస్ భేటీ
- ఇప్పుడు కొత్తగా కిరోసిన్ స్టౌవ్‌లు కొనుక్కోవాలా?
- చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నాయి
- మన హయాంలో 3 పోర్టులు ప్రభుత్వ రంగ పోర్టులు తీసుకు వచ్చాం
- జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట' ఉంటుందని స్పష్టం



2లో

తాడేపల్లి : నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. యుద్ధం పేరు చెప్పి నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతున్నారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ నేతలతో వైఎస్ భేటీ అయ్యారు. ఈ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, అద్దంకి నియోజకవర్గ ఇంఛార్జి డా.అశోక్ కుమార్‌తో పాటు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడారు. 'యుద్ధం పేరు చెప్పి వంటనూనె ధరలు లీటర్‌కు రూ.40 వరకు పెంచేశారు. పప్పుల ధర కిలోకి రూ.15లకు పైగా పెంచేశారు. బ్లాక్‌లో సిలిండర్లను రూ.2 వేలకు, రూ.3వేలకు అమ్ముతున్నారు. ఇప్పుడు కిరోసిన్ ఇస్తామంటున్నాడు. ఇప్పుడు కొత్తగా కిరోసిన్ స్టౌవ్‌లు కొనుక్కోవాలా?. మొక్కజొన్న, కోకో, శెనగ, అరటి, టమోటా పంటలకు ధర లేదు. చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నాయి. క్రెడిట్ దోపిడీ చేస్తున్నాడు.ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వ్యవహారంలోనూ చంద్రబాబుది క్రెడిట్ దోపిడీ చేస్తున్నారు. 2022లో దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్ నాతో సమావేశమయ్యారు. రూ.4,800 కోట్లు గ్రీన్‌కోలో పెట్టుబడులు పెట్టారు. ఎస్ఆర్ స్టీల్‌ను కొనుగోలు చేసి మన హయాంలో

## ఏపీలో పర్యాటకానికి మహర్దశ.. కీలక ఆదేశాలిచ్చిన సీఎం చంద్రబాబు



2లో

- ఎకో మరియు టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలి: చంద్రబాబ
- పర్యాటకులకు 10 వేల హోం స్టేలు
- తిరుపతి, విశాఖ అమ్యూజ్మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్
- ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా ఆ ప్రాంతాలు
- ఏపీలో పర్యాటక అభివృద్ధి చెందేలా గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై ఏపీ సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

## కష్టపడి పని చేసేవారికి అవకాశాలు పుష్కలం



2లో

- విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలి
- 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047.
- ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

గురువారం - 26 - మార్చి - 2026

## 'వందేమాతరం' పాడటం తప్పనిసరి కాదు

# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. "ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు" అని కోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, సర్క్యులర్‌లో శిక్షలు లేకపోయినా ఇది పరోక్ష ఒత్తిడికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేమాతరం పాడటానికి లేదా గౌరవ సూచకంగా నిలబడటానికి నిరాకరించే వారు సామాజిక వివక్షను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. "దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు. వ్యక్తిగత అంతరాత్మను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంపై ఉంది" అని ఆయన నివేదించారు. అయితే, పిటిషనర్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు ప్రస్తుతానికి ఊహాజనితమేనని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒకవేళ ఎవరిపైనైనా శిక్షార్హమైన చర్యలు తీసుకున్నా లేదా వివక్ష చూపినా, అప్పుడు మళ్లీ కోర్టును ఆశ్రయించవచ్చని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. విద్యాసంస్థలు, బహిరంగ సభల్లో వందేమాతరం పాడాలని కేంద్రం సర్క్యులర్‌లో సూచించింది. ఇది కేవలం జాతీయ గేయంపై గౌరవాన్ని పెంపొందించడానికేనని, చట్టబద్ధంగా అమలు చేయాలనే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. వందేమాతరం స్ఫూర్తి గురించి ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో ప్రస్తావించడం గమనార్హం. బంకించంద్ర చటోపాధ్యాయ 1875లో రచించిన ఈ గేయం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపై నడిపించిందని కొనియాడారు. రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరపరిచిన ఈ గీతాన్ని 1896లో కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు. 1950లో అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ దీనికి జాతీయ గేయం హోదా కల్పించారు.

## అందుకే పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు: తెలంగాణ మంత్రి

హైదరాబాద్: ట్యాంకర్లు సకాలంలో రాకపోవడం వల్లే బంకుల్లో నో స్టాక్ బోర్డులు వెలిశాయని, గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందిలేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పెట్రోల్, డీజిల్ లభ్యత విషయంలో ప్రజలు అపోహలను నమ్మవద్దని కోరారు. చమురు కంపెనీలు కూడా సరిపడా నిల్వలు ఉన్నట్లు చెబుతున్నాయని అన్నారు. అసెంబ్లీలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వదంతుల కారణంగా పెట్రోల్, డీజిల్ ఎక్కువగా కొనుగోలు చేయడంతో బంకుల్లో రద్దీ నెలకొందని అన్నారు. క్యాన్లు, కంటైనర్లలో ఇంధనాన్ని తీసుకువెళ్లడం చట్టవిరుద్ధమని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో హాస్టళ్లు, ఆసుపత్రులకు గ్యాస్ కొరత లేకుండా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ నగరంలో 596 పెట్రోల్ బంకులు పూర్తిగా పని చేస్తున్నాయని మంత్రి వెల్లడించారు. ఏ బంకును కూడా మూసివేయడానికి అనుమతించలేదని అన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రంతో మాట్లాడుతున్నట్లు మంత్రి తెలిపారు. చట్టవిరుద్ధంగా నింపిన 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.


# రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి - హరీశ్ రావు సవాల్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శల వర్షం కురిపించారు. రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్నారని, ఆయన తల్లకిందులుగా తపస్సు చేసినా అది అసాధ్యమని ఎద్దేవా చేశారు. తమ పార్టీకి ఎప్పుడు, ఎలా గోల్ కొట్టాలో బాగా తెలుసని, సమయం వచ్చినప్పుడు బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే వేరే వాళ్లను పంపడం కాకుండా, నేరుగా సిద్దిపేటలో తనపై పోటీకి రావాలని బహిరంగ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు రైతులను కూడా దారుణంగా మోసం చేసిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ సర్కారుపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఆయన విశ్లేషించారు. ఇదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అంశాలపై స్పందిస్తూ, తాము ఈ మార్పులను స్వాగతిస్తున్నామని తెలిపారు. పునర్విభజన వల్ల భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకే రాజకీయంగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, కుటుంబ నియంత్రణను పక్కాగా పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో, నిధుల్లో అన్యాయం జరగడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తారనే ప్రచారంపై హరీశ్ రావు ఆసక్తికరంగా స్పందించారు. ఆయన వస్తారా లేదా అనేది ఇప్పుడే చెప్పడం కంటే, వేచి చూస్తేనే బాగుంటుందని వ్యాఖ్యానించారు.

# కష్టపడి పని చేసేవారికి అవకాశాలు పుష్కలం

అమరావతి: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని ఓ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాలో సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలని సూచించారు. యువత స్వశక్తితో ఎదగాలన్న ఆమె.. కష్టాన్ని నమ్ముకోవాలని, తద్వారా ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని చెప్పారు. 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047. ఈ లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. నేను ఏమి చేయగలనో అదే హామీ ఇస్తానని చంద్రబాబు నాతో ఎల్లప్పుడూ చెబుతూ ఉంటారు. ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు. ఇక తాను గృహిణిగా ఉంటూనే హెరిటేజ్ బాధ్యతలను సవాల్‌గా స్వీకరించానని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. 'జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతిదానికీ అసంతృప్తికి లోనుకాకూడదు. కష్టపడి పనిచేస్తే ఎన్నో అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు. మంచి ప్రయోజకులు కావాలని, భవిష్యత్తు బావుండాలని తాపత్రయపడతారు. పిల్లలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడితే ముందుగా సంతోషించేది తల్లిదండ్రులే. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో నా కుమారుడు లోకేశ్ పెంపకం, చదువు బాధ్యతలు నేనే చూసుకున్నాను. ఏది మంచి, ఏది చెడు అనేది చెప్పి పెంచాను' అని సీఎం సతీమణి తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

# ఏపీలో పర్యాటకానికి మహర్దశ.. కీలక ఆదేశాలిచ్చిన సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై ఏపీ సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఏపీని పర్యాటకంగా అభివృద్ధి చెయ్యాలని సంకల్పించి ఇప్పటికే అనేక చర్యలు చేపట్టారు. విశాఖ ఉత్సవ్, అనకాపల్లి ఉత్సవ్, విజయవాడ ఉత్సవ్, అరకు ఉత్సవ్ వంటి వేడుకలే కాదు, అన్ని విధాలా టూరిజం డెవలప్మెంట్ కు చంద్రబాబు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారు.

ఎకో మరియు టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలి: చంద్రబాబు

అటవీ దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో మరియు టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించడానికి ప్రాజెక్టులు చేపట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

పర్యాటకులకు 10 వేల హోం స్టేలు

ఈ సమావేశంలో మాట్లాడిన ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో అమోదం తెలిపిన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి 50 వేల హోటల్ గదుల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు. పర్యాటకులకు 10 వేల హోం స్టేలను కూడా అందుబాటులోకి తెచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచనలు చేశారు.

తిరుపతి, విశాఖ అమ్యూజ్మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్

విశాఖ, తిరుపతిలో అమ్యూజ్మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. కారవాన్ల రిజిస్ట్రేషన్లు, కారవాన్ పార్కుల ఏర్పాటు అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధి ప్రాజెక్టులు 2026 మే నాటికి సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా ఆ ప్రాంతాలు

అయితే ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద మరో రూ.663 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటకశాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ఏపీలో పర్యాటక అభివృద్ధి చెందేలా గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరఘాట్‌తో పాటు హావ్ లాక్ బ్రిడ్జిపై పర్యాటకులను అనుమతించే పనులు ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు వాస్తవాలు వివరించనున్న కేంద్రం..

ఢిల్లీ: పశ్చిమాసియాలో రోజురోజుకు ముదురుతున్న సంక్షోభం భారత్‌పై చూపే ఆర్థిక, భద్రతాపరమైన ప్రభావాలపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కీలక అంశంపై రాజకీయ పార్టీలకు వాస్తవ పరిస్థితిని వివరించి, వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు సాయంత్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంట్ లో సాయంత్రం 5 గంటలకు ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో ప్రభుత్వం తరఫున విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో పాటు మరో ఐదారుగురు మంత్రులు పాల్గొననున్నారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పశ్చిమాసియాలోని తాజా పరిణామాలు, ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావాన్ని రాజకీయ పార్టీల నేతలకు సమగ్రంగా వివరించనున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్నది ఒక అపూర్వమైన సంక్షోభమని, దీని ప్రభావం దీర్ఘకాలం ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల్లో పేర్కొన్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. గత నాలుగు వారాలుగా కొనసాగుతున్న ఈ యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధి వంటి కీలకమైన సముద్ర వాణిజ్య మార్గాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్లలో అస్థిరతకు దారితీయడమే కాకుండా అంతర్జాతీయ సరఫరా గొలుసులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి కారణమవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రాజకీయ పార్టీలతో సంప్రదింపులు ముమ్మరం చేసింది.

పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చ జరపాలని పట్టుబడుతున్న విపక్షాలు

అయితే, ఈ అంశంపై కేవలం వివరణ ఇవ్వడమే కాకుండా పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చ జరపాలని కాంగ్రెస్ సహా విపక్షాలు పట్టుబడుతున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా సభలో సమగ్ర చర్చ అవసరమని రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభిప్రాయపడ్డారు. మరోవైపు ప్రభుత్వ విదేశాంగ విధానం వ్యక్తిగత ప్రయోజనాలతో రాజీపడిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే, కేరళలో ముందుగా ఖరారైన కార్యక్రమం కారణంగా తాను ఈ సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అఖిలపక్ష భేటీకి ఒకరోజు ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు, డీఆర్‌డీఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ కామత్‌లతో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష జరిగింది. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశ భద్రతకు సంబంధించిన వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించారు. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ ప్రయోజనాల విషయంలో విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం సాధించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోంది.

# గ్రేటర్ పరిధిలో పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

మొదటి పేజి తరువాయి

ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ జనాభా సగటున దాదాపుగా 1.93 లక్షలు. దీనికి పది శాతం అటూఇటూ ఉండేలా పునర్విభజన జరగవచ్చు. హైదరాబాద్‌తో పాటు సరిహద్దు జిల్లాల్లోనూ అసెంబ్లీ సెగ్మెంట్లు పెరగనున్నాయి.

జిల్లాల వారీగా పెరిగేదిలా..

2011 లెక్కల మేరకు హైదరాబాద్ జిల్లా జనాభా 39,43,323. ఒక్కో అసెంబ్లీకి సగటుజనాభా 1.93 లక్షలను పరిగణనలోకి తీసుకుంటే ఈ జిల్లాలో 20 అసెంబ్లీ సీట్లు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 15 శాసనసభా స్థానాలకు తోడు కొత్తగా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయన్న మాట. అలాగే మేడ్చల్ జిల్లా జనాభా 24,60,095. ఈ లెక్కన ఈ జిల్లాలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. అంటే ప్రస్తుతం ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు తోడు అదనంగా మరో 8 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటవుతాయి. రంగారెడ్డి జిల్లా జనాభా 24,46,265. ఈ లెక్కన ఈ జిల్లాలో కూడా 13 అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 8 అసెంబ్లీ (కల్వకుర్తి పాక్షికం) నియోజకవర్గాలకు అదనంగా మరో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు రానున్నాయి. ఇదే లెక్కన వికారాబాద్ జిల్లాలో ప్రస్తుతమున్న అసెంబ్లీ స్థానాలకు అదనంగా మరో నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లాలో మరో 3 నియోజకవర్గాలు ఆవిర్భవిస్తాయి. ఐదు జిల్లాల పరిధిలో కొత్తగా 22 అసెంబ్లీ నియోజకవర్గాలతో పునరి?వభజన జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు కానున్న 63 శాసనసభ నియోజకవర్గాల్లో 22 ఇక్కడే ఏర్పాటు కానున్నాయి. అంటే మూడో వంతుకు పైగా ఇక్కడే ఏర్పడనున్నాయి. ఒక నియోజకవర్గం మొత్తం ఒకే జిల్లాలో ఉండటంతో పాటు జీహెచ్‌ఎంసీకి ఒక సర్కిల్ లేదా జోన్ సైతం ఒకే జిల్లాలో జీహెచ్ఎంసీ పునరి?వభజన సందర్భంగానూ అధికారులు జాగ్రత్త వహించారు.

కొత్త నియోజకవర్గాల్లో కొన్ని?

ప్రస్తుతం ఆయా ప్రాంతాలకున్న ప్రాధాన్యం, వాడుక దృష్ట్యా కొత్తగా ఏర్పాటయ్యే అసెంబ్లీ సీట్లు బంజారాహిల్స్, గచ్చిబౌలి, మియాపూర్, హిమాయత్‌నగర్, శంషాబాద్, చందానగర్, నార్సింగి, బాచుపల్లి, కాప్రా, బోడుప్పల్, కీసర, బాలానగర్ (ఐడీపీఎల్) పేరిట ఏర్పాటు కావచ్చని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అవి ఏ నియోజకవర్గంలో ఉన్నాయో, ఇతరత్రా అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని, పక్కపక్కనే ఉండే రెండు ముఖ్య ప్రాంతాల పేర్లు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉండవని చెబుతున్న వారూ ఉన్నారు.

## పుకార్లు నమ్మొద్దు.. ఇంధన కొరత లేదు: సీపీ సజ్జనార్

ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన సరఫరాపై తలెత్తిన అపోహల నేపథ్యంలో బుధవారం టీజీసీసీసీలో కలెక్టర్ హరిచందన, అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ శ్వేత, సివిల్ సప్లై అధికారులతో కలిసి ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఆయిల్ కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, నగరవ్యాప్తంగా సరఫరా నిరాటంకంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకులకు వచ్చి వాహనాలకు ఫుల్ ట్యాంకులు చేయించుకోవడం వల్ల అకస్మాత్తుగా డిమాండ్ పెరిగి.. కొన్ని చోట్ల తాత్కాలికంగా నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయని.. దీనిని కొరతగా భావించవద్దని కోరారు. తప్పుడు ప్రచారాల వల్ల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 22న 3,024 కిలో లీటర్ల ఇంధనం అమ్ముడవగా, 23న ఆ సంఖ్య రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుందని, జనం భయాందోళన చెందడం వల్లే అమ్మకాలు ఈ స్థాయిలో పెరిగాయని పేర్కొన్నారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా బాటిళ్లు, డబ్బాల్లో లూజ్ పెట్రోల్ లేదా డీజిల్ విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేసే వారిపై నిఘా ఉంచామని.. అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలోని 240 పెట్రోల్ బంకుల్లో పరిస్థితిని సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

భయం వద్దు.. పెట్రోల్, డీజిల్ ఉంది

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ.. ఆయిల్ సంస్థలు, సివిల్ సప్లై అధికారులతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా పరిధిలోని 186 బంకుల్లో ఇంధన సరఫరా సజావుగా సాగుతోందని, ప్రజలు అనవసర ఆందోళనతో బంకుల వద్ద రద్దీ పెంచవద్దని కోరారు. నిత్యావసర సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, క్షేత్రస్థాయిలో యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలను గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు.. రేవంత్ రెడ్డిని ఎదిరించి పోరాటం చేస్తా

రాజీనామా లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా తన అనుచరులు, మద్దతు దారులతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులు మంచిది కాదని చెప్పినా వినిపించుకోలేదని.. జగిత్యాలలో ఎమ్మెల్యేను పార్టీలోకి తీసుకోవద్దని చెప్పినా వినలేదని వాపోయారు. సికింద్రాబాద్ ఇంటలెక్చువల్ కానిస్టుయెన్సీయా..? దానం నాగేందర్‌ను అభ్యర్థిగా పెట్టదలచుకుంటే ఆయనను అసెంబ్లీకి రాజీనామా చేయించి పెడితే అయిపోతుండె కదా. ఒక ఎమ్మెల్యే ఒక రాజకీయ పార్టీ గుర్తుతో పోటీ చేసి రాజీనామా చేయకుండా అదే గుర్తింపుతో కొనసాగుతూ కాంగ్రెస్ గుర్తుపై ఎంపీగా పోటీ చేయడమనేది దేనికి సంకేతమని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ సికింద్రాబాద్ సీటును కోల్పోయింది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సీఎం సొంత పార్లమెంట్ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. చేవెళ్ల ఎంపీ స్థానానికి తొలుత సునీతా మహేందర్ రెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించి.. తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుండి రంజిత్ రెడ్డిని తెచ్చి అతనికి ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సొంత పార్లమెంట్ స్థానం మహబూబ్ నగర్ చేవెళ్ల, సికింద్రాబాద్ సీట్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందన్నారు.

ఎదిరించి పోరాడితే పోయేదేముంది..

రేవంత్ రెడ్డిని కూడా ఎదిరించి పోరాటం చేస్తానంటున్న. నీతో అణగదొక్కబడే దానికంటే ఎదిరించి పోరాడితే పోయేదేముంది. మనకు పోయేదేముంది. పోరాడదామా.. వద్దా..? మరిక్కడే అణగదొక్కబడదామా.. ఎంతకాలం ఈ అవమానాలు.. ఎంత కాలం ఈ మానసిక క్షోభ.. అంటే కాంగ్రెస్ పార్టీలో ఇంకెవడు ఎదగొద్దు. నీ చెప్పు చేతల్లో ఉండేటోడు. నీ దయాదాక్షిణ్యాలకు లొంగేటోడు. నీ అడుగులకు మడుగులొత్తేటోడు.. వాడు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలే. నిన్ను ఎదురించేటోడు రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచేటోడిని నువ్వు అణగదొక్కుతున్నవంటున్నా నేను. ఈ రెండున్నర సంవత్సరాలు నేను పదవి అడగలేదు. ప్రభుత్వ సలహాదారు అడగలే.. కార్పోరేట్ చైర్మన్ అడగలే.

నాకు అర్హత లేకనా..?

వేం నరేందర్ రెడ్డి ఎవడు..ఆయన పార్టీకి చేసిన సేవ ఏంది..? అని ప్రశ్నించారు. నాకు అర్హత లేకనా..? పోచారం శ్రీనివాస రెడ్డి బతుకచ్చినోడు వాడికేమో ప్రభుత్వ సలహాదారు ఇచ్చినవ్.. వాడు ఎవడయా..? ఈ 20 మాసాల్లో పోచారం ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలేంటో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో ఏం సలహాలు ఇచ్చావ్ నువ్వు.. పోచారంను అడిగారు. నీ అడుగులకు మడుగులు ఎవడైతే ఒత్తుతడో వాడికి పదవులు అని అన్నారు. ముఖ్యమంత్రి ఈ పార్టీ నాది.. నాకెవడైనా ఎవడైనా అడ్డమొస్తే తొక్కుతా అని అంటున్నడు.. ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు.. అని సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. ఇవాళ చెప్తున్న నేను నీ తొక్కుడు కాదు.. జగిత్యాల నియోజకవర్గం నినదించిన నాడు.. అడ్డుపడ్డ నాడు ఏ శక్తి కూడా మమ్మల్ని ఆపలేదని హెచ్చరించారు.

# తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. సభలో మంత్రి పొన్నం, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. ఇప్పపువ్వు సారా మంచిదే గానీ.. ఇందిరమ్మ పేరు పెట్టకండంటూ రాకేష్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, వాకిటి శ్రీహరి మండిపడ్డారు. రాకేష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. రాకేష్‌రెడ్డివ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. రూల్స్ ప్రకారమే సభ నడవాలని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేల తీరుపై మాజీ మంత్రి హరీష్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్,బీజేపీ ఎమ్మెల్యేలు సభ సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. చర్చను పక్కదారి పట్టించడం సరైన పద్ధతి కాదన్నారు. ఒక్క విషయాన్ని పట్టుకుని గంట సమయం వృథా చేయడం సరికాదన్నారు. రాకేష్‌రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్న స్పీకర్.. కొత్త సభ్యులు పొరపాటు చేస్తే ఫ్లోర్ లీడర్ సరిచేయాలని సూచించారు. తానేం తప్పు మాట్లాడలేదన్న రాకేష్‌రెడ్డి.. ప్రతి స్కీమ్‌కు ఇందిరమ్మ పేరు పెడుతున్నారు.. ఈ స్కీమ్‌కు ఆమె పేరు పెట్టొద్దని చెప్పానంటూ రాకేష్‌రెడ్డి వివరణ ఇచ్చారు. కావాలంటే హౌస్ కమిటీ వేయండి.. ఇందిరమ్మపై తప్పుగా ప్రచారం చేస్తుంటే తానూ మాత్రమే ఖండించానని రాకేష్‌రెడ్డి అన్నారు. ఇప్పపువ్వు సారా ఫ్యాక్టరీకి ఇందిరమ్మ పేరు పెట్టొద్దని చెప్పడం తప్పేమీ కాదంటూ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందేనని.. ఇందిరమ్మ పేరు ఎందుకు తెచ్చారో రాకేష్‌రెడ్డి సమాధానం చెప్పాల్సిందేనని మంత్రి సీతక్క అన్నారు.

# నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త : వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి

వేయికోట్లు పెట్టుబడులు మన హయాంలో పెట్టారు. కొత్త స్టీల్ ప్లాంట్ పెడతామంటే మనమే ఆహ్వానించాం. మా హయాంలోనే కాకినాడ, మూలపేట, నక్కపల్లిలో భూములు చూపించాం. ఎన్నికలకు ముందు వచ్చి నక్కపల్లిని ఎంపిక చేసుకున్నారు. తనని చూసి స్టీల్‌ప్లాంట్ వచ్చినట్లు బాబు బిల్డప్ ఇస్తున్నారు. గూగుల్ విషయంలోనూ ఇలాగే క్రెడిట్ దోపిడి చేస్తున్నారు. 2023లో బల్క్ డ్రగ్ పార్క్ తీసుకు వచ్చాం. ఎక్కువ ల్యాండ్ కావాలని సంక్షోభం సృష్టించారు. దీనివల్ల బల్క్ డ్రగ్ పార్క్ తిరోగమనంలో ఉంది. మన హయాంలో 3 పోర్టులు ప్రభుత్వ రంగ పోర్టులు తీసుకు వచ్చాం. రెండేళ్లు గడిచినా పోర్టుల్లో పనులు ముందుకు సాగడం లేదు. పోర్టులకు చుట్టుపక్కల మళ్లీ భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.

పులి నోట్లో తలకాయ నేను చెప్పిందే నిజమైంది... వాయించిన జగన్

కష్టపడే కార్యకర్తలకు పెద్దపీట

నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త. మహిళలకు రిజర్వేషన్లు వస్తున్నాయి. మన పాలనలో మహిళలకు పెద్దపీట వేశాం. పదవుల్లో, కాంట్రాక్టు పనుల్లో మనం మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చాం.ఇప్పుడు మహిళలకు చట్టసభల్లో మరిన్ని సీట్లు రాబోతున్నాయి. సీట్లు పెరగడం వల్ల మన కార్యకర్తలు నాయకులుగా ఎదుగుతారు. పార్టీలో పటిమ చూపించే వారికి, కష్టపడే వారికి పెద్దపీట వేస్తాం. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట' ఉంటుందని స్పష్టం చేశారు.

## బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శాసనసభలో గందరగోళం.. తప్పుచేస్తేనే క్షమాపణ చెబుతానన్న రాకేశ్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఇప్పపువ్వు సారా అంశంపై శాసనసభలో చర్చ జరిగింది. సారా పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టవద్దని సూచించారు. ఇప్ప సారాకు ఇప్ప టకీలా లేదా మరేదైనా పేరు పెట్టాలని అన్నారు. ఇందిరాగాంధీ పేరును ప్రస్తావించడంపై మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ పేరును తీసుకురావడం సరికాదని, రాకేశ్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఆయన ఇచ్చే గౌరవం ఇదేనా, తప్పుదొర్లిందని ఒప్పుకోవాలని మంత్రులు అన్నారు. ఇందిరమ్మపై బీజేపీకి అంత కోపమెందుకని ప్రశ్నించారు. క్షమాపణ చెప్పాల్సిందే అన్నారు.

తప్పు చేస్తే క్షమాపణ చెబుతా.. కానీ: రాకేశ్ రెడ్డి

తాను తప్పు చేస్తే క్షమాపణ చెబుతానని, కానీ తన మాటల్లో ఎలాంటి తప్పులేదని రాకేశ్ రెడ్డి అన్నారు. వాళ్లు మాట్లాడిందే ఈ సభలో నడుస్తుందంటే ఎలా అని ప్రశ్నించారు. అసలు గతంలో కొందరు ఇందిరమ్మపై తప్పుగా మాట్లాడితే మొదట ఖండించింది తానే అన్నారు. ఇక్కడి వారు ఎవరూ ఖండించలేదని తెలిపారు. తాను తప్పు మాట్లాడితేనే క్షమాపణ చెబుతానని అన్నారు. ఎలాంటి దురుద్దేశంతో మాట్లాడలేదని స్పష్టం చేశారు. తమను చూస్తు 'తమాషాగా' ఉందా అని అంటున్నారని, ఎందుకు బెదిరిస్తున్నారు, ఏం చేస్తారని రాకేశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చేసిన వ్యాఖ్యలపై సభా కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఇదే సభలో ఇష్టారీతిన మాట్లాడిన వారు ఉన్నారని, వారు ఏం చేసినా చెల్లుతుందా అని ప్రశ్నించారు. కొత్తవాళ్లు రాజకీయాల్లోకి వచ్చి, ప్రశ్నించడం కాంగ్రెస్ పార్టీకి బాధగా ఉన్నట్లు ఉందని అన్నారు. అన్ని పథకాలకు ఇందిరమ్మ పేర్లు పెడుతున్నారని, కాబట్టి ఈ పథకానికి కూడా ఆ పేరు వద్దని మాత్రమే తాను సూచించానని అన్నారు. కానీ ఉక్కుమహిళ ఇందిరమ్మను తాను అగౌరవపరచలేదని అన్నారు. ఈ పార్టీలో గెలిచి ఆ పార్టీలోకి వెళ్లిన వారు ఉన్నారని విమర్శించారు.

కేసీఆర్‌ను అన్నప్పుడు ఈ నిబంధన ఎక్కడకు పోయింది: హరీశ్ రావు

ఒక్క విషయాన్ని పట్టుకుని లాగవద్దని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రైతులు సహా రాష్ట్రంలోని వివిధ సమస్యలపై మాట్లాడకుండా ఒక్క విషయాన్ని తీసుకుని సాగదీయడం సరికాదని అన్నారు. రాకేశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తప్పని చెబుతున్నారని, మరి గతంలో తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను విమర్శించినప్పుడు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది కదా అని అన్నారు.

## పర్యాటకుల కోసం హోటల్ గదులు, హోమ్ స్టేలను పెంచండి: చంద్రబాబునాయుడు

అమరావతి: రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10-15 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హావ్ లాక్ బ్రిడ్జిపైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

పర్యాటక ప్రోత్సాహానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ

రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బోట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహించాలని అన్నారు. విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామినీ ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమీని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు. బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్ కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని, ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని, ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇంటిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు. సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# మిడ్జిల్‌లో ఇంధన ఆందోళన

స్పష్టత కోరుతున్న ప్రజలు

పెట్రోల్ స్టాక్‌పై సందేహాలు పెరిగిన రద్దీ



మిడ్జిల్ మార్చి 25(లోకల్ గైడ్ )మిడ్జిల్ మండల కేంద్రంలో ఇటీవల పెట్రోల్ కొరతపై వినిపిస్తున్న వార్తలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పెట్రోల్ నిల్వలు లేవనే వదంతులు వేగంగా వ్యాపించడంతో మండలంలోని వాహనదారులు బుధవారం పెద్ద ఎత్తున పెట్రోల్ పంపుల వద్దకు తరలివస్తున్నారు. దీంతో పంపుల వద్ద భారీ క్యూలు ఏర్పడి, సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.వాస్తవ పరిస్థితిని పక్కనపెట్టి వదంతులను నమ్మడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. కొంతమంది అవసరానికి మించిన నిల్వ చేసుకోవాలనే ఆలోచనతో పెట్రోల్ తీసుకోవడం వల్ల నిజంగా అవసరం ఉన్న వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ తరహా పరిస్థితులు కృత్రిమ కొరతకు దారి తీసే ప్రమాదం ఉంది.సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే స్పందించి, మండలంలోని పెట్రోల్ నిల్వలపై స్పష్టత ఇవ్వడం అత్యవసరం. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వదంతులను నమ్మవద్దని సూచనలు చేయాలి. అదే విధంగా పెట్రోల్ పంపుల యాజమాన్యాలు కూడా సరఫరా పరిస్థితులపై స్పష్టమైన సమాచారం ప్రదర్శించడం ద్వారా గందరగోళాన్ని తగ్గించవచ్చు.ప్రజలు కూడా బాధ్యతతో వ్యవహరించి, అవసరానికి మాత్రమే ఇంధనం వినియోగించడం మంచిది. వదంతులకు లోనుకాకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు. సమన్వయంతో వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితులను సులభంగా నియంత్రించవచ్చు.

## విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులకు న్యాయమైన కోరిక.

విద్యుత్ బిసి సంఘం సంఘీభావం మారం శ్రీనివాస్.




మిర్యాలగూడ మార్చి 25 (లోకల్ గైడ్ తెలంగాణ)ఆర్టిజన్స్ ఉద్యోగ కార్మికుల నాయకులు రామయ్య గారు, ఆదిరెడ్డి 26వ తారీకు గురువారం మిర్యాలగూడ డివిజన్ ఆఫీసులో జరపబోయే నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతుగా, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఓసి అసోసియేషన్ సంఘం మద్దతు ఇవ్వాలని ఆర్టిజన్ ఉద్యోగ కార్మికులు తెలియజేయగా, మీ సమస్యలు న్యాయమైనవే కనుక బీసీ అసోసియేషన్, ఓసి అసోసియేషన్ పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము అని ఆర్టిజన్లకు భరోసా ఇవ్వటం జరిగినది. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్, హరికిషన్ గ ఓసి అసోసియేషన్ నాయకులు చిరంజీవి, ఎస్సీ అసోసియేషన్ బిక్షం, మైనార్టీ అసోసియేషన్ గౌస్ , ఆర్టిజన్ ఉద్యోగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బస్సుల విధానంలో మార్పు చేయాలి.




మిర్యాలగూడ మార్చి 25 (లోకల్ గైడ్ తెలంగాణ) టి ఎస్ ఆర్ టి సి లో ఇటీవల ప్రవేశపెట్టిన విద్యుత్ బస్సు స్కీం లను పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా వారికి అప్పగించడం ఆర్టీసీని మూసివేయాలని ఆలోచనలో ఉన్నదని సిఐటియు నాయకులు గౌతమ్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు స్థానిక ఆర్టీసీ డిపో ముందు యాజమాన్యం చేస్తున్న చర్యలను వ్యతిరేకిస్తూ స్థానిక ఆర్టీసీ డిపో ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటి నాయకులు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు మౌలిక వసతుల కల్పన పేరుతో ఆర్టీసీకి ఉన్న భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. బి సిసి పద్ధతిలోనే విద్యుత్ బస్సులు తీసుకొస్తే మొత్తం డ్రైవర్లు మెకానికులు ఉద్యోగాలను కోల్పోతారని అదేవిధంగా కండక్టర్లు కూడా అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోతారని వారు తెలిపారు. ఆర్టీసీ సంస్థని నేరుగా విద్యుత్ బస్సులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని బడ్జెట్లో నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్మూర్తి రవి నాయక్ గాయం వెంకటరమణారెడ్డి సత్యనారాయణరావు మల్లయ్య పాల్గొన్నారు


# గీతంలో జాతీయ టెక్ ఫెస్ట్ 'హవానా-2026' ఘన ప్రారంభం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లో రెండు రోజుల జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ 'హవానా-2026' మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈఈసీఈ విభాగానికి చెందిన జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఫెస్ట్ దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన విద్యార్థులను ఆకర్షిస్తోంది. సాంకేతిక ఆవిష్కరణలు, సృజనాత్మకత, నైపుణ్యాభివృద్ధికి వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తోంది. ప్రారంభోత్సవానికి కాగ్నిటివ్ బోటిక్స్ చైర్మన్ ఉదయ కుమార్ దింత్యాల ముఖ్య అతిథిగా హాజరై, విద్య, ఆరోగ్య రంగాలలో సాంకేతికత ప్రభావాన్ని వివరించారు. యాడ్‌ఆన్ మో సహ వ్యవస్థాపకుడు శ్రావంత్ గాజుల విద్యార్థులకు వ్యవస్థాపక దృక్పథంపై కీలక సూచనలు చేశారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి తాతినేని పాల్గొన్నారు. జీ-ఎలక్ట్రా ఉపాధ్యక్షుడు ఏ. వేణుగోపాల్ క్లబ్ కార్యకలాపాల నివేదిక సమర్పించగా, సంయుక్త కార్యదర్శి కె.శ్రావ్య వందన సమర్పించారు. డాక్టర్ డి. అనిత, అధ్యక్షుడు ఎం. గౌరీశంకర్, అధ్యాపకుడు ఎం. నరేష్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. హవానా-2026లో రోబో రేస్, రోబో సాకర్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, హ్యాకథాన్, కోడథాన్ వంటి పోటీలతో పాటు కృత్రిమ మేధస్సు, బ్లాక్‌చైన్, రోబోటిక్స్‌పై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ నలుమూలల నుంచి 25 కళాశాలలకు చెందిన బృందాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి.ఈ టెక్ ఫెస్ట్ విజ్ఞాన వినిమయం, పరిశ్రమలతో అనుసంధానం, నైపుణ్యాభివృద్ధికి వేదికగా నిలుస్తూ గీతం సంస్థ ఆవిష్కరణలపై నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. కార్యక్రమం బుధవారం కూడా కొనసాగనుంది.

# ప్రజావాణి ఫిర్యాదులను చెత్తబుట్టలో వేస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

-కాంతివనం కాలనీలో అక్రమ నిర్మాణంపై చర్యలు ఎక్కడ?







శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మసీద్ బండ డివిజన్ పరిధిలోని కాంతివనం కాలనీ మూలమలుపులో వైన్స్ దుకాణానికి ఎదురుగా అక్రమ నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలోనే అధికారులను ప్రలోభాలకు గురిచేసి ఐదు అంతస్తుల భవనం నిర్మించిన యజమాని, ప్రస్తుతం అదే భవనంపై మరిన్ని రెండు అంతస్తులు నిర్మిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ నిర్మాణం వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, స్థానికులు 2026 ఫిబ్రవరి 16 సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, మళ్లీ 2026 ఫిబ్రవరి 23న కూడా ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటికే దాదాపు నెలన్నర గడిచినప్పటికీ, భవన నిర్మాణదారుడు అదనంగా రెండు అంతస్తులు నిర్మించి, గ్లాస్ ఫిట్టింగ్స్‌తో పనులను వేగంగా కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజావాణి వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని స్థానికులు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన ఈ భవనంలో సెల్లార్ కూడా ఉండగా, ప్రతి అంతస్తులో బ్యాంకులు, పెద్దపెద్ద వాణిజ్య దుకాణాలు నడుస్తున్నాయి. అయితే వాహనాల పార్కింగ్‌కు సరిపడ స్థలం లేకపోవడంతో ప్రతిరోజూ ట్రాఫిక్ సమస్యలు, ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందువల్ల వెంటనే అధికారులు జోక్యం చేసుకుని, పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలలో ఉన్న దుకాణాలను తొలగించి, సరైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, అలాగే అక్రమ నిర్మాణంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల క్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మీద్దెల మల్లారెడ్డి ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

# సీఎస్‌ఈలో రావి దీప్తికి పీహెచ్.డీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని రావి దీప్తి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వాహనాల ఇంటర్నెట్ లోకి తెలివిగా చొరబడటాన్ని గుర్తించే వ్యవస్థ (స్మార్ట్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టమ్) కోసం సమర్థవంతమైన అభ్యాస-ఆధారిత విధానం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్‌ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.హిమబిందు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ దీప్తి పరిశోధన, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ ఆఫ్ వెహికల్స్ (ఐవోవీ) పర్యావరణ వ్యవస్థలో చొరబాటు గుర్తింపు విధానాలను బలోపేతం చేయడానికి రూపొందించిన వినూత్న అభ్యాస-ఆధారిత ఫ్రేమ్ వర్కును అందిస్తుందని తెలిపారు. సైబర్ బెదిరింపులను గుర్తించడానికి, నిరోధించడానికి అధునాతన మెషిన్ లెర్నింగ్ పద్ధతులను అన్వయించడం ద్వారా అనుసంధానించిన వాహన నెట్ వర్కుల భద్రత, విశ్వసనీయత, సామర్థ్యాన్ని పెంచడం ఈ అధ్యయనం లక్ష్యమన్నారు. స్మార్ట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టమ్ లలో సైబర్ సెక్యూరిటీ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ఈ పరిశోధన ప్రముఖంగా ప్రస్తావిస్తోందని తెలిపారు. సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే తెలివైన చలనశీల మౌలిక సదుపాయాలు (మొబిలిటీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్లను) నిర్మించడంపై విలువైన అవగాహనను కల్పిస్తుందన్నారు. డాక్టర్ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సీఎస్‌ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరిశోధనలో వృత్తిపరంగా ఆమె మరిన్ని విజయాలను సాధించాలని వారు అభిలషించారు.

## బహుజన దళిత సంఘం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతన ఏర్పాటు చేసిన సందర్భంగా

# సన్మానాలు మిఠాయిలు జరుపుతున్నారు



లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి మార్చ్ 25 :కామారెడ్డి జిల్లా బహుజన దళిత సంఘ ము అధ్యక్షులు ఎర్ర శివరాజు మాట్లాడుతూ సంఘం అంటే కలిసికట్టుగా ఉండి ఆ సంఘమును అభివృద్ధి అభివృద్ధి చేసుకోవడమే అని ఆయన వివరించారు సంఘ సభ్యులకు ఒక పని చేయాలంటే సంఘ సభ్యులను పదిమందికి సహాయం చేసి పద్ధతిలో ఉండాలని ఒక పని సహాయం చేస్తే జీవితంలో స్థిరాస్తిగా గుర్తుండిపోతుంది ప్రతి సంఘ సభ్యులకు ఈ విషయము తెలుపుతున్నాను ఈరోజు సంబరాలు చేసుకున్నంత మాత్రాన ప్రతి మూన్నెల గుక్కసారి సంబరాలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సబ్బాని స్వామి బి సంతోష్ రమేష్ తలారి బాలరాజ్ దుర్గాప్రసాద్ సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి విజయవంతం చేశారు

# గీతంలో ఆధునిక కృత్రిమ మేధస్సుపై ద్విదిన కార్యశాల ప్రారంభం






పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత, గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఆధునిక ఏఐ అన్వేషణ: సహజ భాషా ప్రాసెసింగ్ నుంచి అభిజ్ఞా మేధస్సు వరకు' అనే అంశంపై రెండు రోజుల ఆచరణాత్మక కార్యశాల మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హైదరాబాదు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శిబా ఉద్గాట ముఖ్య అతిథిగా, కెపీఎంజీ గ్లోబల్ డెలివరీ సెంటర్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ కె.సంపత్ కుమార్ ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు. ప్రొఫెసర్ శిబా ఉద్గాట మాట్లాడుతూ..మానవ మేధస్సు అనేక అంశాల్లో కృత్రిమ మేధస్సును మించుతూనే ఉందని పేర్కొంటూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో నిరంతరం నేర్చుకుంటూ ఏఐని సామాజిక ప్రయోజనాలకు వినియోగించాలని సూచించారు. డాక్టర్ కె.సంపత్ కుమార్ 'అటెన్షన్ ఈజ్ ఆల్ యు నీడ్' వంటి పరిశోధనల నుంచి చాట్ జీపీటీ వంటి ఆధునిక అప్లికేషన్ల వరకు ఏఐ అభివృద్ధిని వివరించారు. పరిశ్రమల్లో ఏఐ ప్రభావం, డెవలపర్ల పాత్ర, సైబర్ సెక్యూరిటీ సవాళ్లపై అవగాహన అవసరాన్ని వెల్లడించారు. ఈ కార్యశాలలో డాక్టర్ పి. కృష్ణమూర్తి (ఐఐఐటీ హైదరాబాద్), ప్రొఫెసర్ రమేష్ కుమార్ మిశ్రా (హైదరాబాద్ విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ అనిమేష్ ముఖర్జీ (ఐఐటీ ఖరగ్‌పూర్) పాల్గొంటున్నారు. కృత్రిమ మేధస్సు, సహజ భాషా ప్రాసెసింగ్, కాగ్నిటివ్ సైన్స్ రంగాలలో తాజా పరిణామాలు, గణిత-గణన పునాదులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిక్షణ కొనసాగుతోంది. లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్, ఏజెంటిక్ ఏఐ, బహుభాషా ఎన్ఎల్పీ వంటి అంశాలపై పాల్గొనేవారికి ఆచరణాత్మక అనుభవం అందిస్తున్నారు. ప్రారంభంలో స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా అతిథులను స్వాగతించారు. డాక్టర్ జాదవ్ గణేష్ మార్గదర్శనంలో డాక్టర్ కె. కృష్ణ, డాక్టర్ కె. భీమశంకర్ సహకారంతో డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి ఈ కార్యశాలను సమన్వయం చేస్తున్నారు. విద్యార్థి సమన్వయకర్తలు సహస్ర, దీప, సుష్మిక, స్నేహలు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. ఎంఎస్సీ డేటా సైన్స్, బీఎస్సీ సీఎస్ సీఎస్, బీఎస్సీ స్టాటిస్టిక్స్ విద్యార్థులతో పాటు అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరాంనగర్ ఏ,బి,సి, బ్లాక్ లు, రాఘవేంద్ర కాలనీలలో అక్రమ నిర్మాణాల దుమారం

-పర్మిషన్ లేకుండా బిల్డింగులు నిర్మించిన బలరాం యాదవ్ బిల్డర్‌పై చర్యలేమి?

-పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు..స్థానికులలో ఆగ్రహం







శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని శ్రీరాంనగర్ ఏ-బ్లాక్, బీ,సీ బ్లాక్ లలో, రాఘవేంద్ర కాలనీలలో అక్రమ నిర్మాణాలు విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా బలరాం యాదవ్ అనే బిల్డర్ పర్మిషన్ లేకుండా బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.పర్మిషన్ లేకుండా నిర్మాణాలు..నిబంధనలకు విరుద్ధం స్థానికుల సమాచారం ప్రకారం, బిల్డర్ బలరాం యాదవ్ సంబంధిత అధికారుల అనుమతులు లేకుండానే నిర్మాణాలను కొనసాగిస్తున్నాడు. నగర అభివృద్ధి నిబంధనలకు విరుద్ధంగా సెట్ బ్యాక్ లు లేకుండా, రోడ్లకు అడ్డంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీంతో కాలనీలలో ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సమస్యలు తీవ్రమవుతున్నాయి.ఫిర్యాదులు ఉన్నా స్పందన లేని అధికారులు కాలనీవాసులు పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు అందజేసినా, వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నా అధికారులు మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది.ప్రజల భద్రతకు ముప్పు అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలు భద్రతా ప్రమాణాలను పాటించకపోవడంతో భవిష్యత్తులో ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అగ్ని ప్రమాదాలు, భవనాల కూలిపోయే ప్రమాదాలు వంటి ఘటనలు జరగవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు సంబంధిత ఉన్నతాధికారులు, కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన వెంటనే జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు. శ్రీరాంనగర్ ఏ-బ్లాక్, బీ,సీ బ్లాక్ లలో, రాఘవేంద్ర కాలనీలలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు నిర్లక్ష్యం వహించడం ప్రజలలో అసంతృప్తి పెంచుతోంది. తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# వదంతులు నమ్మవద్దు పౌర సరఫరాల అధికారులు




నారాయణపేట మార్చి 25(లోకల్ గైడ్ :జిల్లాలో అందరికీ సరిపడ గ్యాస్,డీజిల్,పెట్రోల్ నిలువలు ఉన్నాయని వదంతులు నమ్మవద్దు అని పౌర సరఫరాల శాఖ అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో 44 పెట్రోల్ మరియు డీజిల్ బంక్ లు ఉన్నాయనీ తెలిపారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికా రులు బుధవారం పెట్రోల్ , డీజిల్ బంక్ లను పరిశీలించి న అనంతర దాదాపు 75 శాతం బంక్ లయందు పెట్రోల్ ,డీజిల్ నిల్వలు సరిపడినంతగా ఉన్నాయనీ తెలిపారు.. మిగతా 25శాతం పెట్రోల్ బంక్ యజమానులు డిడీలను ఆయిల్ కంపెనీ లకు చెల్లించి ఉన్నారనీ స్పష్టం చేశారు. ఆయిల్ టంకర్స్ ఈరోజు రాత్రిలోగా బంక్ లకు చేరుతుందని పెట్రోల్ బంక్ యజమానులు పౌర సరఫరాల శాఖ అధికా రులకు తెలియజేశారు. జిల్లా లో ఉన్న వినియోగదారులకు పెట్రోల్ డీజిల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూసేలా అధికా రులు నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నారని అన్నారు.ప్రస్తుతం జిల్లాలో 8 ఎల్పిజి ఏజెన్సీస్ ఉన్నాయని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు అన్నీ ఎల్పిజి ఏజెన్సీలను తనికి చేయడం జరిగినదన్నారు. అన్నీ ఏజె న్సీలలో సిలిండర్లు అందుబా టులో ఉన్నాయనీ తెలిపారు. అంతే గాకుండా జిల్లా యంత్రాంగం గ్యాస్ వినియోగదారులకు ఇబ్బంది జరుగకుండా తీసుకోవాల్సిన అన్ని చర్యలకు ఉపక్రమించి నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారితెలిపారు.వదంతులు సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గుట్టకింద గుంపు గ్రామం లో ఆగని మట్టి తవ్వకాలు

-ఆడుకున్న గ్రామస్తులు, సర్పంచ్ ఉండం రాఘవులు




ఖమ్మం జిల్లా, కారేపల్లి:లోకల్ గైడ్, మార్చి 25 : ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని గుట్టకిందగుంపు గ్రామ పంచాయతీ పరిధిలో ఓ కాంట్రాక్టర్ అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నాడని ఆరోపిస్తూ స్థానికులు సర్పంచ్ ఉండం రాఘవులుతో కలిసి లారీలను అడ్డుకుని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ ఆహార ధాన్యం గోదాము నిర్మాణం కోసం అధికారులు స్థలాన్ని కేటాయించారని చెబుతూ సంబంధిత కాంట్రాక్టర్ విచ్చలవిడిగా తవ్వకాలు జరిపి మట్టిని అమ్ముకుంటున్నట్లు ఆరోపించారు. కాంట్రాక్టర్ గుట్టపై ఉన్న పచ్చని చెట్లను విధ్వంసం చేస్తున్నారన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఇక్కడ ఎటువంటి ఎన్ఎస్పీ గోడౌన్ మంజూరు కాలేదని వేరే ప్రదేశంలో స్థలం కేటాయిస్తే ఇక్కడ మట్టిని తవ్వుతున్నారని మండిపడ్డారు.అంతేకాకుండా నిరంతరాయంగా మట్టి తోలకాల లారీల రాకపోకలతో పర్యావరణం కలుషితమై పంటలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రజలకు ఇబ్బందిని తలపెట్టి కాంట్రాక్టర్, అధికారులకు లాభం చేకూర్చే పనులను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఈసం లక్ష్మీనరసు, ఉండం నవీన్, చేల అంజయ్య, ఈసం పాపయ్య, ఈసం సుధాకర్, కోటయ్య,రమేశ్, సోమయ్య, కుంజ రాములు, సంజీవరావు, వినోద్ పాల్గొన్నారు.

## కారేపల్లి మండలంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పర్యటన





ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, మార్చి 25 : సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సింగరేణి మండలంలోని జైత్రం తండా, తవిసిబోడు ,పాటిమీద గుంపు , విశ్వనాథపల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలు , అనారోగ్యానికి గురైన వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పరామర్శించారు.అలాగే జైత్రాంతం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు పిప్పల్ల సుభద్ర ఇటీవల మరణించడంతో దశదినకర్మలకు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పోడు భూములు, కూలి, మహిళా పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన పిప్పళ్ళ సుభద్ర జీవితం ఎంతో ఆదర్శమని కొనియాడారు. మహిళా ఉద్యమాల్లో మహిళలను కూడగట్టి చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని స్వయంగా సుభద్ర ఉద్యమాలలో పాల్గొనడమే కాకుండా పార్టీ సీనియర్ నాయకులు పిప్పళ్ళ కృష్ణ కు ఉద్యమ సహకారం అందించారని పేర్కొన్నారు. జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించిన సుభద్ర బతుకు ధన్యమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అమెరికన్ సామ్రాజ్యవాదంతో చెలరేగుతున్న యుద్ధాలు అవి ప్రజలపై చూపుతున్న ప్రభావాలు మించి ప్రజలను కాపాడటానికి, చైతన్య పరచే ఆవశ్యకత ఎంతో ఉన్నప్పటికీ సుభద్ర లేని లోటు తీర్చలేనిదని సుభద్ర స్ఫూర్తితో కుటుంబము ప్రజలు చైతన్యంతో పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. తవిసి బోడులో ఇటీవల మరణించిన పార్టీ సీనియర్ నాయకులు రేమల బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విశ్వనాథ పల్లి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు వడ్డే అజయ్ బాబు, పాటి మీద గుంపు గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు సూరబాక ధనమ్మ, పార్టీ సభ్యులు గుగులోతు మోత గుండె ఆపరేషన్ జరగడంతో పరామర్శించారు. ఈ పర్యటనలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ , పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ , కొండబోయిన నాగేశ్వరరావు , పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు , పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య ,రేమల్ల వీరస్వామి , రేమల్ల బాబు , బానోత్ కిషన్ , నునవత్ వెంకన్న , రవి , ధరావత్ విజయ్ , పిప్పల కృష్ణ , పిప్పల రణదీవే , సురభాక సరవయ్య తదితరులు పాల్గొన్నారు .

# గంగాదేవి గుట్ట తవ్వకాలు , గ్రామస్థులపై వేధింపులు ఆపాలి

-ఇమ్మడి తిరుపతి రావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 25 : కారేపల్లి మండలం లోనీ గుట్టకింద గుంపు గ్రామ పంచాయతీ పరిధిలో గుత్తేదారులు గిడ్డంగి పేరుతో గుట్టను త్రవ్వి గ్రావెల్ అమ్మకాన్ని అడ్డుకున్న గ్రామస్తులను గుత్తేదారులకు అనుకూలంగా ఫోన్ చేసి బెదిరిండాన్ని వ్యతిరేకిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు హెచ్చరించారు . ఈ సందర్భంగా గ్రామస్థులతో ఇమ్మడి మాట్లాడుతూ.. ఎటువంటి అనుమతులు లేకుండా ' ఎఫ్ సీ ఐ ' గోడౌన్ పేరుతో మట్టినీ గుత్తేదారులు రోజుకు లక్షల రూపాయలు సంపాదిస్తూ.....కొండను కొల్లగొడుతున్నారని అన్నారు. ఇకనైనా గుట్ట తవ్వకాన్ని ఆపి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు .నిజంగా గిడ్డంగి కడితే పూర్తి అనుమతులు చూయించాలని అన్నారు . గిడ్డంగి కట్టిన తర్వాత గ్రామస్థులకు " పిసా " చట్టం ప్రకారం అందాల్సిన బెనిఫిట్ జిల్లా కలెక్టర్ తో ముందే హామీ ఇప్పించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామస్థులు , కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు , షేక్.షబ్బీర్ , లక్ష్మీ నర్స్ ,ఆవుల క్రిష్ణ సాగర్ , నవీన్ , పాల్గొన్నారు.

# నిరాడంబరంగా బాధ్యతలు చేపట్టిన పుర చైర్ పర్సన్ కొండా శ్వేత

అందరి సహకారంతో అభివృద్ధి చేస్తా

పాల్గొన్న ప్రముఖులు...ఘన సన్మానం



నారాయణపేట మార్చి 25లోకల్ గైడ్ ::నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ బుధవారం నిరాడంబరంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఉదయం తన ఛాంబర్ లో పేద పండితులనే పూజ లు,యజ్ఞంనిర్వహించారు.అనంతరం మున్సిపల్ కార్యాల యంలో వెలసిన అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజ లునిర్వహించారు.ఆతరువాత పండితుల దీవెనలతో చైర్ పర్సన్ సీటు లో ఆసీనుల య్యారు.మున్సిపల్ కమిష నర్ నర్సయ్య రిజిస్టర్ ఇవ్వ గా కొండా శ్వేత సత్యయా దవ్ సంతకం చేసి బాధ్యత లు స్వీకరించారు.ఈ సంద ర్భంగా కమిషనర్ నర్సయ్య మున్సిపల్ సిబ్బంది చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ ,వైఎస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి లను



గజమాలతో శాలువాలతో పూల బోకెలతో ఘనంగాస న్మానించారు.అలాగే వివిధ పార్టీలనాయకులు,అభిమానులు శాలువాలతో పెద్ద ఎత్తున సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు.అనంతరం చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఎంపీ డి కే అరుణ,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,వివిధ పార్టీల నాయ కులు,మున్సిపల్ కౌన్సిలర్ల అందరి సహకారంతో కృషి చేస్తానని అన్నారు.అందరూ సహకరించాలనికోరారు.అనంతరం మున్సిపల్ కౌన్సిల ర్లను అందరినీ చైర్ పర్సన్ శాలువాలతో సన్మానించి ప్రమాణ స్వీకారం చేసిన ఫోటోతో కూడిన మెమంటో లనుబహుకరించారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండు రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి,బిజెపి,బి ఆర్ ఎస్,కాంగ్రెస్,ఎం ఐ ఎం నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: నారాయణపేట రూరల్ ఇంచార్జి ఎస్సై గాయత్రి



నారాయణపేట మార్చి 25లోకల్ గైడ్ ::ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నారాయణపేట రూరల్ ఇంఛార్జి ఎస్సై గాయత్రి కోరారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన అరయవ్ అలైన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నారాయణపేట రూరల్ ఇంచార్జి ఎస్సై గాయత్రి ఆధ్వర్యంలో ప్రజలకు, వాహనదారులకు, డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమనిస్తా నాలకు చేరుకోవాలని ఎస్ఐ తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరు గుతోందనీ ఆవేశం వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కార ణం భద్రతా నియమాల పట్ల నిర్లక్ష్యమే అన్నారు. వాహ నదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించా లన్నారు. ఇవి శిక్షల కోసం కాదు, మీ ప్రాణాల రక్షణ కోసం" అని స్పష్టం చేశారు.అలాగే "ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగు లుస్తుందన్నారు. మీ కోసం కాదు, మీ కుటుంబాల కోసం అయినా రోడ్డు భద్రత నియ మాలు కచ్చితంగా పాటించా లి అని కోరారు.ఈ కార్యక్ర మంలో ప్రజలు, వాహన దారులు, డ్రైవర్లు పాల్గొన్నా రు.

# ఇంధన కొరత ఉదంతం తో ఇబ్బంది పడుతున్న ప్రజలు.

తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు.

పోగుల సైదులు గౌడ్.



మిర్యాలగూడ మార్చి 25 (లోకల్ గైడ్ తెలంగాణ)ఇటీవల జరుగుతున్న పరిణా మాలు కొరత ఉందని ఉదంతం వల్ల ప్రజలు అనవసరంగా బంకుల వద్ద క్యూ కడుతూ ఇబ్బంది పడుతున్నారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ అభిప్రాయపడ్డారు ప్రస్తుతం హెచ్పీసీఎల్ , ఐఓసీఎల్, బీపీసీఎల్ వంటి కంపెనీల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయనీ సరఫరా గొలుసు ఎక్కడా ఆగలేదనీ యజమాన్యాలు స్పష్టం చేసినప్పటికీ ముడి చమురు ఉత్పత్తులు లేకపోతే నిరంతర దిన చర్యలకు ఎక్కడ ఆటంకం కలుగుతుందో అని భయం వల్ల ప్రజలు ఒక్కసారిగా కొనుగోలు చేయడం వల్ల సాధారణం కంటే 2.5 నుండి 3 రెట్లు విక్రయాలు పెరిగాయి దీనివల్ల కొన్ని బంకుల్లో తాత్కాలికంగా లేకపోవడం వల్ల కలిగిన భయాలను అపోహను నివృతి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకోకపోవడం సభభు కాదన్నారు పెట్రోల్ లేదా డీజిల్‌ను డబ్బాల్లో, క్యాన్లలో నింపి నిల్వ చేయడం చాలా ప్రమాదకరం అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారుఇటువంటి తప్పుడు వార్తలను నమ్మకండి లేదా ప్రచారం చేయకండి. బాధ్యతాయుతంగా వివరించాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రతపై కురవి పోలీసుల దృష్టి ఎస్ఐ గండ్రాతి సతీష్

డ్రైవర్లకు కంటి పరీక్షలు, అద్దాల అందజేత...



లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్ :మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎరైవే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టి,ఆటో డ్రైవర్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 22 మంది ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 13 మందికి చూపు మందగించినట్టు గుర్తించారు. వైద్యుల సూచనల మేరకు వారికి సుమారు రూ.13,000 విలువైన 13 కంటి అద్దాలను కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్ ఆధ్వర్యంలో అందజేశారు.డ్రైవర్లు స్పష్టంగా చూడగలిగేలా చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు. ఈ చర్య డ్రైవర్లతో పాటు ప్రయాణికుల భద్రతకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.తమ భద్రతపై చొరవ చూపుతున్న జిల్లా ఎస్పీ కురవి పోలీసులకు స్థానిక ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కురవి ఆటో యూనియన్ అధ్యక్షుడు కాట్ర్యాల వీరన్న, ఉపాధ్యక్షుడు గుగులోత్ రవి, కార్యదర్శి మాలోత్ వీరన్నతో పాటు శ్రీరామ్ అశోక్, కానుగంటి రాజు, పీసీ కాశీరం, డబ్ల్యూపీసీ అనిత తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు- సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్



లోకల్ గైడ్ ప్రతినిధి బయ్యారం : మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రశీలో సేవాలాల్ సేన లంబాడీల ఐక్యవేదిక లంబాడి హక్కుల పోరాట సమితి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించు ధర్నాకి ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.మా గిరిజనులకి ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని సేవాలాల్ మహారాజ్ గుడిని హైదరాబాద్ లోనే నిర్మించాలని తలపెట్టిన ధర్నాను అడ్డుకోవడం సమంజసం కాదు కనీసం మా గోడును తెలుపుకునే హక్కు మాకు లేదా అక్రమ అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరు..అర్ధరాత్రి నక్సలైట్ల మాదిరి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యం కాదు? అరెస్టు అయిన వారిలో లంబాడీల ఐక్య వేదిక బయ్యారం మండల అధ్యక్షులు జరుపుల శ్రీను నాయక్ సేవాలాల్ సేన జిల్లా నాయకులు తేజావత్ రవీందర్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఇస్లావత్ అభిరాం నాయక్ లు ఉన్నారు వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు...

# ఖమ్మంలో ఘనంగా సీతారామచంద్ర స్వామి దేవస్థాన ప్రతిష్ఠ మహోత్సవం



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ సీతారాంపురం (అగ్రహారం)లో డివిజన్ ప్రజలు, ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీతారామచంద్ర స్వామివారి దేవస్థాన ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీ దాసాంజనేయ స్వామి, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ మైసమ్మ, శ్రీ నాబిశిరి (బోడ్రాయి) విగ్రహాలను మేయర్ దర్శించుకుని, నవధాన్యాలు, పసుపు, కొబ్బరికాయలతో ప్రత్యేక



పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో అంజిరెడ్డి శశిరెడ్డి, మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు యాగ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. ఈ వేడుకలో కార్పొరేటర్లు గజ్జల లక్ష్మి, దాదే అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సాగు లాభసాటి చేసేందుకు సహకార సంఘాలు కృషి

పాల ఉత్పత్తి, చేపల పెంపకం వంటి వ్యవసాయ అనుబంధ రంగాలు ప్రోత్సహించాలి

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాజన సభ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, మార్చి -25:లోకల్ గైడ్ :రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.బుధవారం నిర్వహించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాజన సభ సమావేశంలో పిఐసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.పిఐసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా అందించే వివిధ రకాల రుణాలను వినియోగిస్తూ రైతులు ఎలా ఆర్థికంగా మంచి స్థితికి చేరుకోవచ్చు అనే అంశంపై అవగాహన కల్పించడం కీలకమని తెలిపారు. సాగు యాంత్రీకరణకు రుణాల పంపిణీ పెంచాలని, దీనివల్ల అధిక సంఖ్యలో పంట పండి రైతులకు లాభం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు.రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం, చేపల పెంపకం వంటి వివిధ వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా ఆదాయం సంపాదించుకోవడంపై సహకార సంఘాలు ప్రోత్సహించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులకు సంబంధించి వివరాల నమోదులో పొరపాట్లు జరగడం వల్ల రైతులకు నష్టం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. సహకార సంఘాలలో రైతుల వివరాలు నమోదు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల వివరాల నమోదులో జరిగిన పొరపాట్లను 15 రోజులలో సవరించాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు మంజూరు చేసిన రుణాల రికవరీ పై వ్యవసాయ సహకార సంఘాలు దృష్టి సారించాలని, రైతులు స్వచ్ఛందంగా రుణాల చెల్లింపులు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు ఉత్పత్తులు తయారు చేసే స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. రైతులు బలోపేతం కావడం వల్ల మన సహకార సంఘాలు బలోపేతం అవుతాయని, లాభసాటిగా వ్యవసాయం మారుతుందని అన్నారు.అంతకుముందు కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డిసెంబర్, 2025క్వార్టర్ అంతానికి సాధించిన ప్రగతి, వివిధ అంశాలలో బ్యాంక్ పురోగతి పై అధికారులతో సమీక్షించారు. పిఏసిఎస్ ల బలోపేతం, రైతుల సంక్షేమం దిశగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం ఎల్. సుజిత్ కుమార్, టీఎస్ సిఏబి డిజిఎం కె. రవికాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి జి. గంగాధర్, ఖమ్మం డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, భద్రాద్రి కొత్తగూడెం డిసిసిబి సిఇఓ శ్రీనివాస్, పిఏసీఎస్ అధ్యక్షులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 10 నెలల పసికందుకు అరుదైన శాస్త్ర చికిత్స




ఖమ్మం లోకల్ గైడ్ :ఖమ్మం ప్రాంతానికి చెందిన 10 నెలల బాబు ఎముక మజ్జ వైఫల్యంతో బాధపడుతున్న తరుణంలో ఆ బాబు తల్లిదండ్రులు హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం అరుదైన శాస్త్ర చికిత్స అందించి వైద్యులు అత్యాధునిక హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ మార్పిడి చేసి కొత్త జీవితాన్ని అందించారని ఖమ్మం యశోద మెడికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ కుమార్ వెల్లడించారు . ఇది వారసత్వంగా వచ్చే అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా అనే అరుదైన ఎముక మజ్జ వ్యాధి . గతేడాది డిసెంబర్ 26న సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తీసుకొచ్చారు . సమగ్ర క్లినికల్ పరీక్షల అనంతరం అమె గాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా ఉన్నట్లు మరియు ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉండటాన్ని గుర్తించారు . శస్త్రచికిత్స పూర్తిచేసుకున్న చిన్నారితో వైద్య బృందం నిర్ధారణ అయిందని ఇది తీవ్రమైన థ్రోంబోసైటోపె నియా , రక్తస్రావం , ప్రమాదంతో కూడిన అరుదైన వారసత్వంగా వచ్చే ఎముక మజ్జ వైఫల్య రుగ్మతగా గుర్తించి తండ్రి మూల కణాలను ఉపయోగించి హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ జనవరి 8న విజయవంతంగా నిర్వహించారు . బాబు వైద్యపరంగా స్థిరంగా ఉన్నాడని నిర్ధారించుకున్న తరువాత డిశ్చార్జ్ చేశామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు , బాల కృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .

# తెలుగు దినపత్రికలో వచ్చిన "వారికి అన్ని అమ్మే" అనే క్యాప్షన్‌తో ప్రచురితమైన వార్తపై స్పందించిన

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, తక్షణమే స్పందించి, సంబంధిత విషయాన్ని స్థానిక తహశీల్దార్ సైదులుని విచారించమని ఆదేశించారు.




ఖమ్మం :లోకల్ గైడ్ :మంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు వెంటనే స్థల పరిశీలన చేసి, సమస్యను సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించారు. ఆ నివేదిక ఆధారంగా శ్రీమతి తూమాటి కృష్ణవేణి కి రెండు పడక గదుల ఇల్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడినవి.ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ,డ్రా.తుమ్మల యుగేందర్ గారు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శ్రీమతి తూమాటి కృష్ణవేణి కి ఇంటి తాళాలు మరియు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తూ వారి పక్కనే నిలుస్తామని హామీ ఇచ్చారు.

# దేవాలయాలు భక్తికి, విశ్వాసానికి,ఆధ్యాత్మిక శాంతికి నిలయాలు

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

కేశంపేటలో శ్రీ శివ,సీతా రామాంజనేయ స్వామి దేవాలయ నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)దేవాలయాలు భక్తి,విశ్వాసం మరియు ఆధ్యాత్మిక శాంతికి నిలయాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో శ్రీ శివ,సీతా రామాంజనేయ స్వామి దేవాలయ నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా



ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక విలువలను కాపాడే పవిత్ర కేంద్రాలని ఇవి మనసుకు ప్రశాంతతను,జీవనానికి సరైన మార్గాన్ని చూపిస్తాయని దేవాలయంలో చేసే పూజలు దర్శనం ద్వారా మనలో భక్తి, వినయం,మంచి ఆలోచనలు పెరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కేశంపేట సంతోష శ్రీశైలం,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,ఇప్పలపల్లి సర్పంచ్ జంగయ్య,గుట్టలగడ్డ సర్పంచ్ థౌర్యా,మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి, కొత్తపేట నవీన్,బల్ రాజ్ గౌడ్, సర్పంచ్ ఆంజనేయులు,ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచదర్, కంటెస్టెడ్ సర్పంచులు రామ్ రెడ్డి,సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ జ్యోతి నరేందర్ రెడ్డి,నాయకులు జగన్ రెడ్డి, క్రిష్ణ,నరేందర్.జి,రామకృష్ణ హన్మంత్,శ్రీను,సాజీద్, శేఖరయ్య,రతన్ నాయక్, దశరథమ్,ప్రవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత.



పెద్దపల్లి : మార్చి,25,.(లోకల్ గైడ్)పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుంచాల సునీత కోరారు. బుధవారం తన ఛాంబర్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ భవానితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందుతాయని పేర్కొన్నారు. ఈ నెల 28న న్యాయస్థాన ప్రాంగణంలో లోక్‌అదాలత్ జరుగుతుందని తెలిపారు. రాజీ పద్దతిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే, చెల్లించిన కోర్టు రుసుము, కోర్టు ఫీజు తిరిగి చెల్లిస్తామని పేర్కొన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులు,రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు. రాజీ మార్గం రాజమార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. ప్రజలు తమ సమస్యలను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు

# బూర్గుల గ్రామం లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



( లోకల్ గైడ్ షాద్ నగర్) ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా టిబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి , డా .పాపారావు అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి గారు ప్రారంభించారు దానిలో భాగంగా ఈరోజు బూర్గుల ప్రైమరీ హెల్త్ సెంటర్ బూర్గుల విలేజిలో క్యాంపు నిర్వహించడం జరిగింది . ఈ క్యాంపుకు బూరుగుల ప్రజలందరూ వచ్చి రక్త పరీక్షలు, గల్ల పరీక్షలు, ఎక్సరేలు పరీక్షలు నిర్వహించడం జరిగింది, క్యాంపుకు ప్రజలంతా వచ్చి విజయంతం చేయడం జరిగింది . ఈ క్యాంపులో డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి పీహెచ్ సి డాక్టర్ రఘురాం , శ్రీనివాసరెడ్డి, జయేందర్,వెంకటముని,సలాం కహన్ ల్యాబ్ టెక్నీషియన్ ,రెడ్డి నాయక్ హెల్త్ అసిస్టెంట్ , రవికుమార్.గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు ఏ.ఎన్.ఎమ్., ఆశాలు అందరు పాల్గొన్నారు.

## కావడిగుండ్ల సర్పంచ్‌పై ఆంధ్రా గిరిజనేతరుడు దాడి!

రెవెన్యూ అధికారుల విచారణలో గందరగోళం

సర్పంచ్‌తో పాటు గ్రామస్తులకు గాయాలు!

కులం పేరుతో దూషణ?అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :మండలంలోని కావడిగుండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ సమస్యలపై రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న విచారణలో జోక్యం చేసుకున్న పొరుగు రాష్ట్రానికి చెందిన గిరిజనేతర వ్యక్తులు, స్థానిక సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, గ్రామస్తులపై




విచక్షణారహితంగా దాడికి దిగటమే కాకుండా కులం పేరుతో దూషించారని సమాచారం. వివరాల్లోకి వెళ్తే కావడిగుండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 11:30 గంటలకు రెవెన్యూ అధికారులు మరియు గ్రామ కార్యదర్శి ఒక పిర్యాదుకు సంబంధించి విచారణ చేపడుతున్నారు. ఈ సమయంలో సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ వాసం బుచ్చిరాజు, కణితి జగ్గయ్య తదితరులు అధికారులకు సహకరిస్తున్నారు. అయితే, ఈ విచారణతో ఎటువంటి సంబంధం లేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బుట్టాయిగూడెంకు చెందిన గుబ్బల సత్యంబాబు అనే గిరిజనేతర వ్యక్తి మధ్యలోకి వచ్చి అధికారులను, సర్పంచ్‌ను అడ్డుకున్నాడని, కులం పేరుతో దూషించారని ఆరోపిస్తున్నారు. స్థానికేతరుడివైన నీకు ఇక్కడ ఏం పని? అని సర్పంచ్ ప్రశ్నించగా, గుబ్బల సత్యంబాబు ఆగ్రహంతో ఊగిపోయాడు. అధికారుల ముందే సర్పంచ్‌ను కుర్చీతో కొట్టి క్రింద పడేశాడు. అంతే కాకుండా గ్రామ పెద్ద కణితి జగ్గయ్యను చెప్పుతో కొట్టి అవమానించాడు. ఆంధ్ర గిరిజనేతరుడు గుబ్బల సత్యంబాబుకు మద్దతుగా కావడి గుండ్ల గిరిజనేతరుడు తుమ్మూరి ప్రసాద్, జాడి బాబురావు, బషీర్ మరియు కావడి గుండ్ల గ్రామానికి చెందిన కుంజా బుచ్చిరాజు, గోవింద్‌లు కలిసి గ్రామస్తులపై దాడి చేశారు. ఈ క్రమంలో పంచాయతీ కార్మికుడు మడకం రాజుల తలపై కర్రతో కొట్టడంతో తీవ్ర రక్తస్రావమైంది. ఏజెన్సీ చట్టాలను 1/70 ఉల్లంఘిస్తూ, ఇతర రాష్ట్రాల గిరిజనేతర వ్యక్తులు వచ్చి స్థానిక గిరిజన ప్రతినిధులపై దాడి చేయడంపై గ్రామంలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. బాధితులు వెంటనే అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐకి రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. దాడికి పాల్పడి కులం పేరుతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఆదివాసీల ఆత్మగౌరవ పోరాటానికి విజయం

10వ రోజున విరమించిన నిరాహార దీక్ష




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : మా భూమి మాకే మా హక్కు మాకే అంటూ దశాబ్దాలుగా సాగుతున్న పోరాటం, పది రోజులుగా సాగిన మొక్కవోని దీక్ష ఎట్టకేలకు ఫలించింది. తమ భూములపై హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం



రామన్నగూడెం ఆదివాసీలు చేసిన అలుపెరగని పోరాటం జిల్లా యంత్రాంగాన్ని కదిలించింది. జాయింట్ కలెక్టర్ సానుకూల హామీతో ఆదివాసీలు తమ నిరవధిక నిరాహార దీక్షను బుధవారం విరమించారు. రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట గత తొమ్మిది రోజులుగా నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఎముకలు కొరికే చలిని, పోలీసుల లాఠీ దెబ్బలను, అక్రమ కేసులను సైతం లెక్కచేయకుండా, మడమ తిప్పని పట్టుదలతో వారు సాగించిన దీక్షా దక్షత జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బుధవారం ఉదయం జాయింట్ కలెక్టర్ నిరసనకారులతో ప్రత్యేకంగా సమావేశమై, వారి డిమాండ్లన్నింటినీ పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఏప్రిల్ 1 నుండి క్షేత్రస్థాయిలో సర్వే ఆదివాసీల డిమాండ్ల మేరకు జె.సి. కీలక నిర్ణయాలను ప్రకటించారు. ఇప్పటికే పట్టా కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో భూమి చూపించని వారికి ఆ భూమిని గుర్తించి అప్పగిస్తారు. భూమి ఉండి పట్టాలు లేని వారందరికీ కొత్త పట్టాలు మంజూరు చేస్తారు. ఇప్పటికే తాత ముత్తాతల కాలం నుండి సాగులో ఉండి రికార్డులు లేని వారికి, ఏజెన్సీ చట్టాల (1/70) ప్రకారం హక్కులు కల్పిస్తారు. సర్వే నెంబర్లలో బై నెంబర్లు ఉన్నా, లేకపోయినా క్షుణ్ణంగా పరిశీలించి భూమిని చూపిస్తారు. ఈ ప్రక్రియ అంతా ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభమవుతుందని, గ్రామసభ నిర్ణయం మేరకే, ప్రజల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తామని జె.సి. హామీ ఇచ్చారు. ఇందుకోసం 10 మంది సర్వేయర్లతో ప్రత్యేక బృందాన్ని సిద్ధం చేశారు. ఇది ఆదివాసీల ఐకమత్య విజయం దశాబ్దాలుగా ఫారెస్ట్ అధికారుల వేధింపులు, రికార్డుల గందరగోళం మధ్య నలిగిపోయిన రామన్నగూడెం ప్రజలు, ఈ విజయాన్ని తమ ఐకమత్యానికి నిదర్శనంగా భావిస్తున్నారు. మేము కోరుకున్నది మా భూమిపై మాకున్న చట్టబద్ధమైన హక్కు మాత్రమే. మా పట్టుదలే మమ్మల్ని గెలిపించిందని, ఆదివాసీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 1 నుండి జరగబోయే సర్వేలో అధికారులు ఇచ్చిన మాట నిలబెట్టుకుని, తమ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని గిరిజనులు కోరుతున్నారు.

## జిల్లా గ్రంథాలయం అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి...... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**మారుతున్న సాంకేతికత కు అనుగుణంగా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలినూతన భవనం, ప్రహరీగోడ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలిఖమ్మం నగరం బస్ డిపో రోడ్ లోని డిస్ట్రిక్ లైబ్రరీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, మార్చి - 25 :లోకల్ గైడ్ :జిల్లా గ్రంథాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పాఠకులకు, విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం స్థానిక బస్ డిపో రోడ్ లోని జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైబ్రరీ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు భవనం, చుట్టూ ప్రహరీగోడ, టాయిలెట్ల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్మితమవుతున్న నూతన రెండు అంతస్థుల భవనంతో పాటు విద్యార్థులకు, అభ్యర్థులు, పాఠకులకు కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుసంధానంగా ప్రహారీ గోడ, గేట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్ లలో తిరుగుతూ కావాల్సిన వసతుల అవసరాలను కలెక్టర్ గుర్తించారు. అక్కడ ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఏమైనా అవసరాలు కావాలా వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన లైబ్రరీ అదనపు భవనం, నిర్మాణ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. అభ్యర్థులు, విద్యార్థులకు అనువైన అధునిక వసతులతో చేపట్టిన నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు.గ్రంథాలయంలో వివిధ రకాలైన పుస్తకాలు అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేసేందుకు దోహదపడుతాయని అన్నారు. కొత్త రకం ఛాలెంజ్ తో ప్రాక్టికల్ లర్నింగ్ ద్వారా ఆలోచన శక్తి పెంపొందించి పోటీ పరీక్షలకు ఉపయోగపడుతాయని తెలిపారు. లైబ్రరీ లోని పలు వార్తాపత్రికలు, సాహిత్యంతో విజ్ఞానాన్ని పొందవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు, యువత గ్రంథాలయాల సేవలను ఉపయోగించుకుని తమ భవిష్యత్తును గమ్యాలను చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు, యువత విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా, అదే సమయాన్ని గ్రంథాలయంలో గడపడం ద్వారా కొత్త కొత్త విషయాలు, విజ్ఞానం పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది భాస్కర్ రావు, అఖిల్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నృత్య ధ్వని కూచిపూడి అకాడమీ గురు శ్రీమతి స్వాతి రెడ్డి కవులూరి కి ఉగాది పురస్కర అవార్డు ప్రధానం




కుత్బుల్లాపూర్ మార్చి 25 లోకల్ గైడ్ (ప్రతినిధి)రవీంద్ర భారతి మెయిన్ హాల్ జర్నలిస్ట్ లైన్ డాక్టర్ కె.వి.రమణరావు గ్లోబల్ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు భారత్ వరల్డ్ రికార్డ్స్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ నిర్వహించిన తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు శ్రీరామనవమి సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో.నృత్య ధ్వని కూచిపూడి అకాడమీ, కొండాపూర్ గురు శ్రీమతి స్వాతి రెడ్డి కవులూరి కి ఉగాది పురస్కర అవార్డు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారి విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి తెలుగు నూతన సంవత్సర ఉగాది శ్రీరామనవి సెలబ్రేషన్ సందర్భంగానృత్య ధ్వని కూచిపూడి అకాడమీ, కొండాపూర్ గురు శ్రీమతి స్వాతి రెడ్డి కవులూరి కి ఉగాది పురస్కర అవార్డు ప్రధానం ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ చేతుల మీదగా ఆమెకు ఉగాది పురస్కార అవార్డుతో ప్రశంస పత్రం మెమెంటో శాలువాతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి కవులూరి మాట్లాడుతూ శ్రీ నృత్య ధ్వని కూచిపూడి అకాడమీ కొండాపూర్లో నెలకొల్పటం జరిగింది.మా విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన రవీంద్ర భారతి వేదికపై అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చి, మా అకాడమీకి గొప్ప గౌరవాన్ని తెచ్చిపెట్టారని తెలియజేయడానికి మేము గర్విస్తున్నాము.మాకు ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించిన రమణ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.తమ పిల్లలు అంతటి ప్రతిష్టాత్మక వేదికపై ప్రదర్శన ఇవ్వడాన్ని చూడటం తల్లిదండ్రులందరికీ నిజంగా ఒక ఆనందకరమైన మరియు చిరస్మరణీయమైన క్షణం.ఈ గర్వించదగిన క్షణాలు ఎప్పటికీ పదిలంగా ఉంటాయి.నా గురువు పద్మశ్రీ శోభానాయుడు ఆశీస్సులతో, అమెరికాలోని 12 రాష్ట్రాలలో జరిగిన ఆట (అమెరికన్ తెలుగు అసోసియేషన్) కార్యక్రమాలలో ఆయనతో పాటు ప్రదర్శన ఇచ్చే అదృష్టం నాకు లభించింది. నా ప్రస్థానంలో అది అత్యంత విలువైన అనుభవాలలో ఒకటిగా నిలిచిపోయింది.ఈనాటికీ అమెరికా మరియు విదేశాల నుండి ఎంతోమంది విద్యార్థులు మా ఆన్‌లైన్ తరగతుల ద్వారా కూచిపూడి నేర్చుకుంటున్నారు, ఇది మాకు అపారమైన ఆనందాన్ని కలిగిస్తుంది.దాదాపు 20 సంవత్సరాల బోధనా అనుభవంతో, విద్యార్థులను తీర్చిదిద్దే అవకాశం లభించినందుకు నేను నిజంగా అదృష్టవంతురాలిగా భావిస్తున్నాను.మరియు శాస్త్రీయ నృత్య రంగంలో యువ ప్రతిభావంతులకు మార్గనిర్దేశం చేయడం.గ్లోబల్ ఈవెంట్స్ వారికి, ముఖ్యంగా రమణ గారికి, వారు అందిస్తున్న నిరంతర మద్దతుకు మరోసారి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.మీ ప్రేమ, ప్రోత్సాహం మరియు ఆశీర్వాదాలకు అందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వక్తలు ప్రముఖులు బంధుమిత్రులు స్నేహితులు స్వాతి రెడ్డి కవులూరి కి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థిని తల్లితండులు ఇలాంటి ప్రోగ్రామ్స్ లలో మా పిల్లలలు పాల్గొని నిత్య ప్రదర్శన నాకు చెయ్యటం మాకు చాలా సంతోషంగా ఉందని అని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వాలిడేషన్ యాక్ట్ 2025 ను వెంటనే ఉపసంహారించుకోవాలి

--విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజమల్లయ్య




లోకల్ గైడ్ లక్షెట్టిపేట :లక్షెట్టిపేట, మార్చి 25 : కేంద్ర ప్రభుత్వం వాలిడేషన్ యాక్ట్ 2025 ని వెంటనే ఉపసంహారించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు నేరెళ్ల రాజ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి తిప్పని మధుసూదన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాలిడేషన్ యాక్ట్ 2025 విశ్రాంత ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ఈ చట్టం వలన 2026, జనవరికి ముందు రిటైర్ అయినా వారికి పెన్షన్ లో ఎలాంటి పెరుగుదల ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. 2026, జనవరి తర్వాత ఉద్యోగ విరమణ పొందిన వారికి మాత్రమే పీ ఆర్ సీ, డీ ఆర్ లతో పాటు ఇతర బెనిఫిట్స్ వర్తిస్తాయనడం అన్యాయమన్నారు. ఈ చట్టం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ -14 కు పూర్తి వ్యతిరేకమని తెలిపారు.చట్టం ముందు అందరూ సమానులే అని స్పష్టంగా ఉన్నప్పటికీ విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ పెరుగుదల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి శోచనీయమన్నారు. 1979 లో రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షన్స్ పెరుగుదలకు వ్యతిరేకంగా వచ్చిన ఆదేశాలపై డీ ఎస్ నాకర ఆధ్వర్యంలో భారత అత్యున్నత న్యాయస్థానంను ఆశ్రయించగా, అప్పటి సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తో కూడిన 5 గురు సభ్యుల బెంచ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ కు పెన్షన్స్ లో ఎలాంటి వివక్షత చూపరాదని, చట్టం ముందు అందరూ సమానం కాబట్టి పెన్షనర్స్ కు కాలనుగుణంగా పెరుగుదల ఉండాలని తీర్పునిచ్చిందన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ సేవలకు చెల్లించే మూల్యంపైన కేంద్ర ప్రభుత్వం వివక్షతను విడనాడాలని వెంటనే వాలిడేషన్ యాక్ట్ 2025 ను ఉపసంహారించాలని వారు డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఎవరి దయ,దాక్షిణ్యాల మీద ఇచ్చేది కాదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన తమ వైఖరి మార్చుకుని పెన్షనర్స్ కు న్యాయం చేయాలని కోరారు. లేనిచో రాష్ట్ర కమిటీ ఆదేశాలతో మరిన్ని నిరసన, ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఎన్నో ఏండ్లు ప్రభుత్వానికి అనేక రకాలుగా సేవలు అందిస్తే, ఇప్పుడు రిటైర్డ్ ఎంప్లాయిస్ కు అన్యాయం చేయడం కేంద్ర ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. అంతకుముందు తహసీల్దార్ దిలీప్ కుమార్ కు పెన్షనర్స్ సమస్య పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు నేరెళ్ల రాజమల్లయ్య, ప్రధాన కార్యదర్శి తిప్పని మధుసూదన్, కోశాధికారి రాచర్ల సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు జంగం ఆశయ్య, ఉపాధ్యక్షులు దేవేంద్ర విజయుడు, అమీర్ సుల్తాన, జాయింట్ సెక్రటరీ కొట్టె రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నం సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి కొండపర్తి సత్యనారాయణ,సభ్యులు సత్యనారాయణ,పెట్టెం మల్లయ్య, గడ్డం లింగయ్య, కోడి సంపూర్ణ, నూతి శంకరయ్య, మేడి బాలరాజు,వొజ్జల మనోహర్,ప్రతాప్,వేల్పుల లింగం ( సాగర్ ) తదితరులు పాల్గొన్నారు.

## గుట్టకింద గుంపు గ్రామం లో ఆగని మట్టి తవ్వకాలు

-అడుకున్న గ్రామస్తులు, సర్పంచ్ ఉండం రాఘవులు




ఖమ్మం జిల్లా, కారేపల్లి:లోకల్ గైడ్, మార్చి 25 : ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని గుట్టకిందగుంపు గ్రామ పంచాయతీ పరిధిలో ఓ కాంట్రాక్టర్ అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నాడని ఆరోపిస్తూ స్థానికులు సర్పంచ్ ఉండం రాఘవులుతో కలిసి లారీలను అడ్డుకుని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ ఆహార ధాన్యం గోదాము నిర్మాణం కోసం అధికారులు స్థలాన్ని కేటాయించారని చెబుతూ సంబంధిత కాంట్రాక్టర్ విచ్చలవిడిగా తవ్వకాలు జరిపి మట్టిని అమ్ముకుంటున్నట్లు ఆరోపించారు. కాంట్రాక్టర్ గుట్టపై ఉన్న పచ్చని చెట్లను విధ్వంసం చేస్తున్నారన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఇక్కడ ఎటువంటి ఎన్ఎస్‌పీ గోడౌన్ మంజూరు కాలేదని వేరే ప్రదేశంలో స్థలం కేటాయిస్తే ఇక్కడ మట్టిని తవ్వుతున్నారని మండిపడ్డారు.అంతేకాకుండా నిరంతరాయంగా మట్టి తోలకాల లారీల రాకపోకలతో పర్యావరణం కలుషితమై పంటలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రజలకు ఇబ్బందిని తలపెట్టి కాంట్రాక్టర్, అధికారులకు లాభం చేకూర్చే పనులను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఈసం లక్ష్మీనరసు, ఉండం నవీన్, చేల అంజయ్య, ఈసం పాపయ్య, ఈసం సుధాకర్, కోటయ్య,రమేశ్, సోమయ్య, కుంజ రాములు, సంజీవరావు, వినోద్ పాల్గొన్నారు.

## కారేపల్లి మండలంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పర్యటన



ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, మార్చి 25 : సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సింగరేణి మండలంలోని జైత్రం తండా, తవిసిబోడు ,పాటిమీద గుంపు , విశ్వనాథపల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలు , అనారోగ్యానికి గురైన వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పరామర్శించారు.అలాగే జైత్రాంతం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు పిప్పల్ల సుభద్ర ఇటీవల మరణించడంతో దశదినకర్మలకు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పోడు భూములు, కూలి, మహిళా పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన పిప్పళ్ళ సుభద్ర జీవితం ఎంతో ఆదర్శమని కొనియాడారు. మహిళా ఉద్యమాల్లో మహిళలను కూడగట్టి చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని స్వయంగా సుభద్ర ఉద్యమాలలో పాల్గొనడమే కాకుండా పార్టీ సీనియర్ నాయకులు పిప్పళ్ళ కృష్ణ కు ఉద్యమ సహకారం అందించారని పేర్కొన్నారు. జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించిన సుభద్ర బతుకు ధన్యమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అమెరికన్ సామ్రాజ్యవాదంతో చెలరేగుతున్న యుద్ధాలు అవి ప్రజలపై చూపుతున్న ప్రభావాలు మించి ప్రజలను కాపాడటానికి, చైతన్య పరచే ఆవశ్యకత ఎంతో ఉన్నప్పటికీ సుభద్ర లేని లోటు తీర్చలేనిదని సుభద్ర స్ఫూర్తితో కుటుంబము ప్రజలు చైతన్యంతో పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. తవిసి బోడులో ఇటీవల మరణించిన పార్టీ సీనియర్ నాయకులు రేమల బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విశ్వనాథ పల్లి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు వద్దే అజయ్ బాబు, పాటి మీద గుంపు గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు సూరబాక ధనమ్మ, పార్టీ సభ్యులు గుగులోతు మోత గుండె ఆపరేషన్ జరగడంతో పరామర్శించారు. ఈ పర్యటనలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ , పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ , కొండబోయిన నాగేశ్వరరావు , పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు , పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య ,రేమల్ల వీరస్వామి , రేమల్ల బాబు , బానోత్ కిషన్ , నునవత్ వెంకన్న , రవి , ధరావత్ విజయ్ , పిప్పల కృష్ణ , పిప్పల రణదీవే , సురభాక సరవయ్య తదితరులు పాల్గొన్నారు .

## గంగాదేవి గుట్ట తవ్వకాలు , గ్రామస్థులపై వేధింపులు ఆపాలి

-ఇమ్మడి తిరుపతి రావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 25 : కారేపల్లి మండలం లోనీ గుట్టకింద గుంపు గ్రామ పంచాయతీ పరిధిలో గుత్తేదారులు గిద్దంగి పేరుతో గుట్టను త్రవ్వి గ్రావెల్ అమ్మకాన్ని అడ్డుకున్న గ్రామస్తులను గుత్తేదారులకు అనుకూలంగా ఫోన్ చేసి బెదిరిండాన్ని వ్యతిరేకిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు హెచ్చరించారు . ఈ సందర్భంగా గ్రామస్థులతో ఇమ్మడి మాట్లాడుతూ.. ఎటువంటి అనుమతులు లేకుండా ' ఎఫ్ సీ ఐ ' గోడౌన్ పేరుతో మట్టినీ గుత్తేదారులు రోజుకు లక్షల రూపాయలు సంపాదిస్తూ.....కొండను కొల్లగొడుతున్నారని అన్నారు. ఇకనైనా గుట్ట తవ్వకాన్ని ఆపి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు .నిజంగా గిద్దంగి కడితే పూర్తి అనుమతులు చూయించాలని అన్నారు . గిద్దంగి కట్టిన తర్వాత గ్రామస్థులకు " పిసా " చట్టం ప్రకారం అందాల్సిన బెనిఫిట్ జిల్లా కలెక్టర్ తో ముందే హామీ ఇప్పించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామస్థులు , కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు , షేక్.షబ్బీర్ , లక్ష్మీ నర్స్ ,ఆవుల క్రిష్ణ సాగర్ , నవీన్ , పాల్గొన్నారు.


## టెలికాం మౌలిక సదుపాయాల నిధి లేదన్న కేంద్రం

దూరప్రాంతాల అభివృద్ధిపై

లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

డిజిటల్ భారత్ నిధితోనే సేవల విస్తరణకు ప్రాధాన్యమని

వివరించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



న్యూఢిల్లీ:లోకల్ గైడ్ :న్యూ ఢిల్లీ: దేశంలో టెలికాం మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (టైడఫ్ ) అమలులో ఉందన్న అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అలాంటి ప్రత్యేక నిధి ప్రస్తుతం లేదని వెల్లడించింది. లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం అడిగిన ప్రశ్నలకు కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానం ఇచ్చారు.టైడఫ్ లేదుడ డిబిన్ ద్వారానే సేవలుటెలికాం మౌలిక సదుపాయాల అభివృద్ధికి టైడఫ్ అనే ప్రత్యేక నిధి లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, టెలికమ్యూనికేషన్ చట్టం-2023 ప్రకారం ఏర్పాటు చేసిన డిజిటల్ భారత్ నిధి ద్వారా దేశవ్యాప్తంగా టెలికాం సేవలను అందించేందుకు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.దూరప్రాంతాలపై దృష్టిగ్రామీణ, దూరప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో టెలికాం సేవలను విస్తరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. సేవలు అందని ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంపు దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.

## మక్త మహబూబ్‌పేట్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యలు వేగవంతం చేయాలి

-బీఆర్ఎస్ నేత తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మక్త మహబూబ్‌పేట్ పరిధిలోని 44 సర్వే నంబర్‌లో అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్న బహుళ అంతస్తుల భవనాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ఈ అంశంపై మొత్తం 16 ఫిర్యాదులు అందగా, అందులో భాగంగా మూడు భవనాలను సిఎంసి అధికారులు సీజ్ చేయడాన్ని ఆయన అభినందించారు. అయితే, ఇంకా 13 భవనాలు నిర్మాణ దశలోనే కొనసాగు తున్నాయని, వీటిని కూడా వెంటనే సీజ్ చేయాలని ఆయన కోరారు. 2016లో హైకోర్టు ట్రిబ్యునల్ బెంచ్ ఈ 44 సర్వే నంబర్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కొంతమంది అక్రమదారులు వాటిని పట్టించుకోకుండా ఐదు నుంచి ఏడు అంతస్తుల వరకు భవనాలు నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రత్యేకంగా 100 గజాల స్థలాలలో కూడా అనుమతులు లేకుండా అధిక అంతస్తుల నిర్మాణాలు చేపడుతూ, నాణ్యతలేని భవనాలను తక్కువ ధరలకు విక్రయించి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఇది భవిష్యత్తులో ప్రాణహానికీ దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మిగతా అక్రమ భవనాలను వెంటనే సీజ్ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎంసి అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు.

## వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన కుమారులకు పోలీసుల కౌన్సిలింగ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి25:సిద్దిపేట్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట త్రీ టౌన్ పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పాముకుంటా నర్సయ్య ఎల్లవ్వ దంపతులు తమ ముగ్గురు కుమారులు యాదగిరి, కిష్టయ్య, దేవయ్యలకు తమ కష్టార్జిత ఆస్తులను సమానంగా పంచి ఇచ్చినప్పటికీ, సరైన పోషణ పొందడం లేదని 18-03-2026 నాడు సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టాటా లక్ష్మీబాబు ఈరోజు తేదీ 25-03-2026 నాడు ముగ్గురు కుమారులు మరియు వారి భార్యలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ ప్రతి కుమారుని ప్రాథమిక బాధ్యత అని, తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారిని వృద్ధాప్యంలో ఆదరించడం, పోషణ ఇవ్వడం, ఆరోగ్య సంరక్షణ చూడడం కుమారుల కర్తవ్యమని వివరించారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం నైతికంగా తప్పే కాకుండా చట్టపరంగాను శిక్ష అర్హులని హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం కుమారులు తమ తల్లిదండ్రులను ఇకపై సక్రమంగా చూసుకుంటామని, ప్రతి నెల ఖర్చులకు సరైన డబ్బులను అందిస్తామని, అలాగే ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు అందరూ కలిసి వైద్యసహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్టేషన్ ఇన్స్పెక్టర్ టాటా లక్ష్మీబాబు మాట్లాడుచు సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మి పెరుమాళ్ గారు వృద్ధుల గురించి ప్రత్యేక దృష్టి సారించినందున వృద్దులైన తల్లిదండ్రులను సరిగా చూసుకోని కొడుకుల గురించి ఫిర్యాదు చేస్తే వారికి కౌన్సిలింగ్ నిర్వహించబడునని, వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ మన సంస్కృతిలో భాగమని, ప్రతి కుటుంబం దీనిని కచ్చితంగా పాటించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఖమ్మంపల్లి గ్రామానికి స్వయంగా వెళ్లి వృద్ధ దంపతుల పరిస్థితిని పరిశీలిస్తానని తెల్పినారు. ఇన్స్పెక్టర్ గారి జోక్యంతో కుటుంబ వివాదం సఖ్యతగా పరిష్కారమవడంతో వృద్ధ దంపతులు పాముకుంటా నర్సయ్య-ఎల్లవ్వలు పోలీసుల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.లలలలలలలల

## బచ్చోడులో ఆధ్యాత్మిక వైభవం.. శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కన్నులపండువగా శివ-కేశవుల ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం

- వేద మంత్రోచ్చారణల మధ్య శిఖర కలశ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



తిరుమలాయపాలెం : లోకల్ గైడ్ :మండల పరిధిలోని బచ్చోడు గ్రామం బుధవారం ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది. గత మూడు రోజులుగా అత్యంత నిష్ఠతో నిర్వహిస్తున్న శ్రీ సీతాసమేత శ్రీరామచంద్రమూర్తి, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్ల సహిత శ్రీరామ లింగేశ్వర, కనకదుర్గమ్మ ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం నాటి ప్రధాన ఘట్టంతో వైభవంగా ముగిశాయి. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆలయ సముదాయంలో విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కోసం సోమవారం నుంచే వేద పండితులు శాస్త్రోక్తంగా జలధివాసం, ధాన్యధివాసం వంటి క్రతువులను నిర్వహించారు.సుముహూర్తాన ప్రాణ ప్రతిష్ఠఉత్సవాల్లో అత్యంత కీలకమైన చివరి రోజైన బుధవారం తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణంలో హోమగుండాల నుంచి వెలువడిన వేద మంత్రోచ్చారణలు మారుమోగాయి. ఉదయం 6:30 గంటలకు వాస్తు పూజ, పంచలోహ నవరత్న స్థాపన, జీవం పోయుట వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. అనంతరం ఉదయం 9:50 గంటల సుముహూర్తాన విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఘట్టాలను కన్నులపండువగా నిర్వహించారు. మంగళవాయిద్యాల మధ్య స్వామివార్ల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ కావించడంతో భక్తుల జయజయధ్వానాలతో బచ్చోడు పులకించింది. ఈ కార్యక్రమంలో రామసహాయం నరేష్ రెడ్డి, రామసహాయం అరవింద్ రెడ్డి, హరిత రెడ్డి, బెల్లం శ్రీను, గండ్ర గోపాలరావు, కొప్పుల అశోక్, మంగీలాల్, ఉన్నం రాజశేఖర్, ఎన్.లింగయ్య, బి.సుదర్శన్, కరీం, వనవాసం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యతపై అవగాహన.




లోకల్ గైడ్/బంట్వారం:మండల కేంద్రంలో బుధవారం విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులను గ్రామంలోని గ్రంథాలయానికి తీసుకెళ్లి, గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పెంపొందుతుందని, విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని,గ్రంథాలయంలోని వివిధ పుస్తకాలను పరిశీలించారు.కార్యక్రమం విద్యార్థుల్లో పఠనంపై ఆసక్తి పెంచేందుకు ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంధన కొరత లేదు తప్పుడు ప్రచారాలపై పోలీసుల హెచ్చరిక



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి25:సిద్దిపేట జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని తెలిపారు.సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మి ప్రజలు ఒకేసారి పెట్రోల్ బంకులకు వెళ్లడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటమే కాకుండా సాధారణ సరఫరా ప్రక్రియకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని, సాధారణ అవసరాల మేరకే వినియోగించుకోవాలని సూచించారు.నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించవద్దని హెచ్చరించారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉందని కమిషనర్ తెలిపారు.

## మియాపూర్ సర్కిల్48లో శానిటేషన్ పనులపై కమిషనర్ పరిశీలన



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ సర్కిల్-48 పరిధిలోని మైత్రి నగర్ ప్రాంతంలో శానిటేషన్ కార్యకలాపాలను సిఎంసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంతంలోని రోడ్లపై ఉన్న గుంతలను (పోత్‌హోల్స్) పరిశీలించి, వాటి మరమ్మత్తు లపై అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మైత్రి నగర్ ఫేజ్-2 పార్క్‌ను సందర్శించి, పార్క్ నిర్వహణ, పరిశుభ్రత, పచ్చదనం పరిరక్షణపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు పార్క్ అభివృద్ధి పనులను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డిఈఈ), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సీఎస్ డబ్ల్యూ ఎం), సానిటేషన్ సూపర్వైజర్లు (ఎస్ఎస్) రామ్‌కీ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు. అధికారులు మియాపూర్ సర్కిల్-48లో కొనసాగుతున్న శానిటేషన్ పనులు, ఫీల్డ్ స్థాయి అమలు పరిస్థితులను కమిషనర్‌కు వివరించారు. ఈ తనిఖీ ద్వారా మియాపూర్ ప్రాంతంలో శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్టు స్పష్టమవుతోంది. రోడ్ల మరమ్మత్తులు, పార్కుల సంరక్షణ, చెత్త నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యరంగానికి 30% నిధులు కేటాయించాలి

విద్యాశాఖకు మంత్రి కేటాయించాలి

పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి

విద్యార్థులపై అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ ఆగ్రహం



( లోకల్ గైడ్ షాద్ నగర్) విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపునిచ్చిన "చలో అసెంబ్లీ" ముట్టడిని అడ్డుకోవడం మరియు విద్యార్థి నేతలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు ప్రతాపం చూపడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధమని ఆయన మండిపడ్డారు.నేడు హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కేవలం విద్యారంగంపై బడ్జెట్ కేటాయింపులను నిరసించినందుకే విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం, అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి సాక్ష్యం.పోలీసుల లాఠీలకు, అరెస్టులకు విద్యార్థి లోకం భయపడదని.. విద్యారంగం పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షను ప్రతిఘటించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులందరినీ వెంటనే విడుదల చేయాలని, అలాగే విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.విద్యార్థి శక్తిని అణచివేయడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని, బడ్జెట్ కేటాయింపులపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు తమ పోరాటం ఆగదని ఆకాష్ నాయక్ హెచ్చరించారు. ఈ అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నుంచి ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ నాయక్, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సమీక్ష సమావేశం బ్యాంకు కేసుల పరిష్కారంపై దృష్టి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి25:బుధవారం సిద్దిపేట జిల్లా కోర్టు భవనంలో సమీక్ష సమావేశంనిర్వహించారు తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ, హైదరాబాద్ మార్గదర్శకాలు మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి & జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి కే. సాయి రమాదేవి ఆదేశాల మేరకు జిల్లా కోర్టు భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి & ఖాజా సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికారసంస్థ శ్రీ ఎన్. సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు మరియు వారి స్టాండింగ్ కౌన్సెల్స్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో బ్యాంకు రికవరీ కేసులు మరియు చీ×ాాష్ (చెక్ బౌన్స్) కేసులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ కేసులను మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం కావడానికి బ్యాంకు అధికారులు, కౌన్సెల్స్ సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా బ్యాంకు మేనేజర్లు, వారి స్టాండింగ్ కౌన్సెల్స్ పాల్గొన్నారు.

## సుదర్శన్ నగర్, శ్రీరాంనగర్ ఏ,బి,సి లో అక్రమ నిర్మాణాలు

-బిల్డర్ బాబురావుపై తీవ్ర ఆరోపణలు

-పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి పరిధిలోని సుదర్శన్ నగర్, శ్రీరాంనగర్ ఏ,బి,సి, ప్రాంతాలశ్రీశీ బిల్డర్ బాబురావు మరోసారి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నాడ నే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. గతంలోనే పలు అక్రమ భవనాలు నిర్మించిన అనుభవం ఉన్న ఈ బిల్డర్, ఇప్పటికీ అదే విధంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణాలు కొనసాగిస్తున్నాడని స్థానికులు అంటున్నారు. గతంలోనూ అక్రమాలు.. ఇప్పటికీ అదే పద్ధతి ప్రాంతీయుల ప్రకారం, బాబురావు గతంలో కూడా అనుమతులు లేకుండా అనేక బహుళ అంతస్తుల భవనాలను నిర్మించినట్టు ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇప్పుడు మరింత ధైర్యంగా మళ్లీ అక్రమ నిర్మాణాలకు దిగుతున్నాడని ప్రజలు విమర్శిస్తున్నారు. అనుమతులు లేకుండానే కొనసాగుతున్న నిర్మాణాలు ప్రస్తుతం నిర్మిస్తున్న భవనాలకు సెట్ బ్యాక్, లేకుండా సంబంధిత మున్సిపల్ అనుమతులు లేవని సమాచారం. నిర్మాణ నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పట్టించుకోకుండా వేగంగా పనులు కొనసాగించడం స్థానికులశ్రీశీ ఆందోళన కలిగిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం..అనుమానాలకు తావు ఈ అంశంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం పై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అధికారులు బిల్డర్‌తో కుమ్మక్కై ఉన్నారనే అనుమానాలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజల భద్రతపై ముప్పు నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న భవనాలు ఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. వర్షాలు, భూకంపాలు వంటి పరిస్థితులశ్రీశీ భారీ ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ నేపథ్యంలో, అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, బిల్డర్ బాబురావుపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు. గతంలోనే అక్రమ నిర్మాణాల ఆరోపణలు ఎదుర్కొన్న బిల్డర్ బాబురావు మళ్లీ అదే మార్గంలో కొనసాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రజల భద్రత మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## మియాపూర్‌లో హత్య కేసు నిందితుడికి పది ఏళ్లు కఠిన కారాగార శిక్ష



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడు అరవింద్ సింగ్‌కు కోర్టు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది.వివరాలు ఇలా ఉన్నాయి, 2024 జూలై 8న మిథన్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నిందితుడు అరవింద్ సింగ్‌కు తన మేనల్లుడు మాన్ సింగ్‌తో గతంలో విభేదాలు ఉండేవి. ఈ నేపథ్యంలో 2024 జూలై 7 తెల్లవారుజామున 2.00 గంటల సమయంలో మియాపూర్ జైత్రా కంపెనీ లేబర్ క్యాంప్ వద్ద ఒంటరిగా ఉన్న మాన్ సింగ్‌పై స్టీల్ బ్రేస్లెట్‌తో తలకు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. గాయపడిన మాన్ సింగ్‌ను గాంధీ ఆసుపత్రికి తరలించి నప్పటికీ, 2024 జూలై 11న మృతి చెందాడు. మొదట కేసు సెక్షన్ 109 బిఎన్ఎస్ కింద నమోదు కాగా, తర్వాత దాన్ని 103(1) బిఎన్ఎస్ (హత్య)గా మార్చారు. దర్యాప్తులో వెల్లడైన అంశాలు: పాత గొడవల కారణంగా నిందితుడు పగ పెంచుకుని, బాధితుడు ఒంటరిగా ఉన్న సమయాన్ని ఉపయోగించుకుని దాడి చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. తల, ఛాతీ తదితర భాగాలపై తీవ్రంగా దాడి చేయడంతో మృతి సంభవించింది. పోలీసులు 2024 జూలై 10న నిందితుడిని అరెస్ట్ చేసి, 2025 జనవరి 28న చార్జ్ షీట్ దాఖలు చేశారు. తదుపరి విచారణలో రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి 6వ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి సి.పావని నిందితుడిని దోషిగా తేల్చి, పది సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించారు. ఈ ఘటన వ్యక్తిగత వైరం ఎంత ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుందో చూపిస్తుంది. చిన్న గొడవలు పెద్ద నేరాలకు మారకుండా ముందుగానే పరిష్కరించు కోవాల్సిన అవసరం ఉందని పోలీసులు సూచిస్తున్నారు. కోర్టు విధించిన శిక్ష నేరాలకు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేస్తోంది.

## పెట్రోల్ పంపుల వద్ద బారులు తీరిన వాహనదారులు



రంగారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్ ) : గ్రేటర్ హైదరాబాద్ లోని పెట్రోల్ పంపుల వద్ద వాహనదారులు బారులు తీరారు. మంగళవారం నుంచి పెట్రోల్ పంపుల్లో పెట్రోల్ డీజిల్ లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక పక్క ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ కొరత లేదని చెబుతున్నప్పటికి పంపుల్లో మాత్రం నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. చాలా పంపులు బారికేడ్లు పెట్టి మూసివేశారు. ఇదంతా కృత్రిమ కొరతనా, లేదా ఈరాక్, ఈ రాన్ యుద్ధం వల్లనా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే చమురు కంపెనీలు పెట్రోల్ పంపుల డీలర్లకు క్రెడిట్ ఇవ్వకపోవడంతో పెట్రోల్ పంపుల యజమానులు స్టాక్ తీసుకోకపోవడంతో ఈ దుస్థితి నెలకొందనే ఆరోపణలున్నాయి. ఏది ఏమైనా పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు నానా తంటాలు పడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

## ఈనెల 30న గ్రామపంచాయతీ ఆస్తులకు వేలం.

- వేలంలో సెటర్లు, వాటర్ ఫిల్టర్, తై బజార్.

- ఉ.10:30 నుంచి పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహణ.

- అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొనాలని.

- పంచాయతీ కార్యదర్శి లాలప్ప పిలుపు.



లోకల్ గైడ్/ తాండూర్: ఈనెల 30(సోమవారం)న పెద్దేముల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో, పంచాయతీ ఆస్తులకు సంబంధించి గ్రామ సర్పంచ్ అధ్యక్షతన వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి లాలప్ప తెలిపారు. బుధవారం పంచాయతీ ఆస్తుల వేలంకు సంబంధించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు, కార్యదర్శి లాలప్ప మాట్లాడుతూ... గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తై బజార్, సెట్టర్లు, వాటర్ ఫిల్టర్ లకు ఒక సంవత్సరం కాలపరిమితికి గాను వేలం నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. వేలంలో దక్కించుకున్న సెటర్లు, తైబజార్, ఫిల్టర్ వాటర్ల యొక్క కాల పరిమితి ఒక సంవత్సరం అనగా 1/04/2026 నుంచి31/03/2027 వరకు అద్దెకు ఇవ్వబడును అని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 30న ఉదయం 10:30 గంటలకు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించే వేలంలో పాల్గొనాలని సూచించారు. వేలంలో పాల్గొనే వారు ఇంటి పన్ను, నల్ల పన్ను, లైసెన్స్ పన్నులలో ఎలాంటి బకాయిలు ఉండరాదని అన్నారు. ముఖ్యంగా వేలంలో పాల్గొనేవారు అదే రోజు ఉదయం 8:30 నుంచి 10 గంటల లోపు పంచాయతీ కార్యాలయానికి వచ్చి ఒక్కోవేలానికి రూ. 17 వేల డిపాజిట్ చెల్లించి రషీద్ పొందగలరని సూచించారు. ఒకవేళ వేలం ప్రారంభమైన తర్వాత డిపాజిట్ చేస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడదని స్పష్టం చేశారు. కావున వేలంకు ముందే డిపాజిట్ చేసుకోగలరని స్పష్టీకరించారు. అదేవిధంగా వేలంలో దక్కించుకున్న ఆస్తులకు అదేరోజు మిగిలిన మొత్తం రూపాయలను డిపాజిట్ చేసి రసీదు పొందాలని వెల్లడించారు. అయితే ఎవరైతే తై బజార్ దక్కించుకుంటారో అట్టివారు ఒక్క దుకాణంకు రూ. 32 మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. ప్రతి వేళమునకు అప్లికేషన్ ఫీజు రూ. 500 కట్టవలెనని పంచాయతీ కార్యదర్శి లాలప్ప గ్రామ ప్రజలకు సూచించారు.

## రామ మందిరానికి భారీ విరాళం.

- రూ. 1లక్ష 11వేల 111 విరాళం అందజేసిన మురలీ గౌడ్ కుటుంబ సభ్యులు.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూరు పట్టణం ఇందిరానగర్‌లోని శ్రీరామ మందిరానికి వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్ రూ. 1లక్ష 11వేల 111లను విరాళంగా అందజేశారు.మూడు రోజులుగా ఇందిరానగర్ రామ మందిరంలో సీతారామ లక్ష్మణ హన్మంతుడి విగ్రహాల పున ప్రతిష్టాపనతో పాటు ధ్వజ స్థంభ ప్రతిష్టాపన ఉత్సవాలు జరుగుతున్నాయి. బుధవారం మురళీ కృష్ణ గౌడ్ దేవాలయానికి విరాళం అందజేశారు. మురళీకృష్ణ గౌడ్ అందుబాటులో లేకపోవడంతో ఆయన తండ్రి నాగయ్య గౌడ్, కుమారుడు శ్రీవర్ధన్ గౌడ్‌లు దేవాలయ కమిటి సభ్యులకు విరాళం అందజేశారు. అంతకుముందు వారు దేవాలయంలో పునర్ ప్రతిష్టించిన సీతారాములను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగారం మల్లేశం, పట్లోళ్ల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు

పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి25(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలను ఈ నెల 29న ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు.బుధవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 1955 సంవత్సరం నుంచి ప్రస్తుత విద్యార్థుల వరకు 70 సంవత్సరాల కాలానికి చెందిన పూర్వ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆత్మీయ సమ్మేళనంగా ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకలు పూర్వ విద్యార్థులందరికీ చిరస్మరణీయంగా నిలిచే విధంగా, కన్నుల పండుగలా జరుగనున్నాయని తెలిపారు.కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు దేశ విదేశాలలో వివిధ ఉన్నత స్థానాల్లో స్థిరపడి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారని ఆయన అన్నారు. ప్రస్తుతం కళాశాల నూతన భవన నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, అందరికీ అనుబంధమైన పాత కళాశాల భవనం వచ్చే 5 సంవత్సరాల నాటికి అందుబాటులో వుండదని ఆ నేపథ్యంలో, ఆనాటి తరగతి గదులు, స్నేహాలు, అనుభవాలను మరోసారి స్మరించుకునే అరుదైన అవకాశంగా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ వేడుకల ద్వారా పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్ తరాల విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే విధంగా కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. రాష్ట్రం నలుమూలల తో పాటు దేశ విదేశాల నుండి కూడా పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ హాజరై ఈ మహోత్సవాన్ని




విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ మీడియా సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కోశాధికారి ఆనంద్ కుమార్, మహిళా కార్యదర్శి జయశ్రీ, ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, ఈ. శ్రీనివాస్ రావు, మహేందర్, దొడ్డిపల్లి కుమార్, బాల్నే భావన రిషి, గన్ను సురేందర్, శశి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యభట్ట స్కూల్ యాజమాన్యంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



తొర్రూర్ (లోకల్ గైడ్ )తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఆర్యభట్ట ప్రైవేట్ పాఠశాల యందు, పెద్దవంగర మండలానికి చెందిన ధారావత్ హర్షవర్ధన్, ను పై పాఠశాల యాజమాన్యం హ త్యాయత్నానికి ప్రయత్నించిందని, బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధిత తండ్రి పత్రిక ప్రకటనలోతెలిపారు. ఈ ఫిర్యాదులో ఆర్యభట్ట స్కూల్లో తన కుమారుడి పైన జరిగిన హ త్యాయత్నం ప్రయత్నం పై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టి, పాఠశాల కరస్పాండెంట్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి, పాఠశాలను మూసివేయాలని, విద్యార్థి తల్లిదండ్రులు, దారావత్ సురేష్, తల్లి అనిత ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

### సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం

## ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి25(లోకల్ గైడ్ న్యూస్): ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని,వరంగల్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ తో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత



ఇస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చర్యలలో భాగంగా, "ఆరైవ్ అలైవ్" (ుాతీతీఱఙవ ాశ్రీఱఙవ) కార్యక్రమాన్ని బుధవారం రోజు నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు కాజీపేట రైల్వే ఆడిటోరియంలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాలను నివారించాలని సూచించారు. ప్రయాణికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనం నడపాలని, మితిమీరిన ప్రయాణికులను ఎక్కించకూడదని తెలిపారు.అలాగే, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ రోడ్డు నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు.ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ముఖ్యమైన సూచనలు అందించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వద్ద జాగ్రత్తలు తీసుకోవడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతపై తమ బాధ్యతను గుర్తించి, నిబంధనలు పాటిస్తామని ఆటో డ్రైవర్లు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత తో పాటు కాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ హెచ్ ఎ ఐ అప్రమత్తంగా ఉండాలి....

రహదారి పక్కన వాహనాలు నిలుపకుండా చూడాలి...

బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ హెచ్ ఎ ఐ అప్రమత్తంగా ఉండాలని,అదేవిధంగా రహదారి పక్కన వాహనాలు నిలుపకుండా ఎప్పటికప్పుడు జాతీయ రహదారి అధికారులు చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ పేర్కొన్నారు.రహదారి భద్రతే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమర్రిలో ఎన్ హెచ్ఏఐ పెట్రోలింగ్ బృందాలతో బెల్లంపల్లి ఏసిపి బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతు జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్ పార్టీల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.విధి నిర్వహణలో సిబ్బందికి ఉండాల్సిన బాధ్యతలు,క్షేత్రస్థాయిలో వారు అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించడం,క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు.ప్రమాదాల నివారణకై రహదారిపై నిలిచిపోయిన వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేయాలని,వేగ పరిమితిని మించిన వాహనదారులను గుర్తించి హెచ్చరించాలని ఆదేశించారు.ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ పర్స రమేష్,ఎస్సైలు గోపతి నరేష్,ఎస్సై అంజనేయులు,జాతీయ రహదారి అధికారులు,సిబ్బంది,సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెట్రోల్,డీజిల్ కొరత లేదు....

వదంతులు నమ్మవద్దు....జిల్లా ఎస్పీ నితికా పంత్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో పెట్రోల్,డీజిల్ కొరత లేదని జిల్లా ఎస్పి నితికా పంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతు వాహనాల్లో ఫుల్ ట్యాంక్ లు నింపేందుకు ఒకేసారి పెట్రోల్ బంకులకు వెళ్లడం వల్ల అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని,సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు.ఎటువంటి కొరత పరిస్థితి లేదని,ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించి ఇబ్బందులు సూచించారు.అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని,నిర్ధారించని సమాచారాన్ని ఇతరులకు పంపించడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని ఎస్పి తెలిపారు.సాధారణ అవసరాల మేరకే ఇంధనం వినియోగించుకోవాలని,ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని జిల్లా ఎస్పి కోరారు.జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని,వదంతులు వ్యాప్తి చేసినా,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వివక్ష ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందే! కులం పేరిట అణచివేస్తూ.. హక్కుల కాలరాస్తారా?

ఈడబ్ల్యూఎస్ కు వర్తించని 50% నిబంధన.. ఎస్సీలకు ఎందుకు?

సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్



రామగుండం చీూజ,, మార్చి 25:(లోకల్ గైడ్)దేశంలో తరతరాలుగా కొనసాగుతున్న కుల వివక్ష అంతం కానంత వరకు రిజర్వేషన్లపై మాట్లాడే నైతిక హక్కు ఎవరికీ లేదని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు. రిజర్వేషన్లు ఎన్ని తరాలు ఉండాలంటూ ప్రశ్నించే మేధావులు, పాలకులు.. మరి కుల వివక్ష ఎన్ని తరాలు కొనసాగుతుందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, దళిత క్రైస్తవుల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు మరియు ప్రస్తుత సామాజిక పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజ్యాంగ విరుద్ధమైన తీర్పులు: "ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఇచ్చిందే సామాజిక వివక్ష ఆధారంగా. ఆ వివక్ష నేటికీ తొలగిపోలేదు. కానీ, కొన్ని శక్తులు కావాలనే రిజర్వేషన్లపై విషం చిమ్ముతున్నాయి. జనాభాలో కేవలం 5 శాతం లోపు ఉన్న అగ్రవర్ణాల పేదలకు ( ఈ డబ్ల్యూ ఎస్) 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు 50 శాతం నిబంధన గుర్తుకురాని కోర్టులకు, బీసీలకు 42 శాతం కోటా అంటే మాత్రం స్టేలు ఇస్తూ అడ్డుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటి?" అని నగేష్ ప్రశ్నించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని ఆయన విమర్శించారు.మతం మారితే కులం పోతుందా?: దళిత క్రైస్తవుల అంశంపై స్పందిస్తూ.. "ఒక వ్యక్తి మతం మారినంత మాత్రాన సమాజం అతన్ని చూసే కోణం మారుతుందా? దళితులు వేరే మతాచారాలు పాటిస్తే రిజర్వేషన్లు వర్తించవని చెప్పడం వారిని బానిసలుగా ఉంచాలనే కుట్రలో భాగమే. గుళ్లోకి రానివ్వరు, బయట గౌరవం ఇవ్వరు, పోనీ హక్కుల కోసం పోరాడితే మతం అడ్డుపెట్టి అణచివేస్తారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 15కు అవమానం" అని దుయ్యబట్టారు.కుందాలపల్లి ఘటన - పోలీసుల తీరుపై మండిపాటు: ఇటీవల కుందాలపల్లిలో జరిగిన అమానుష ఘటనను ప్రస్తావిస్తూ, శవయాత్రను అడ్డుకున్నది పదుల సంఖ్యలో ఉన్నప్పటికీ కేవలం 10 మందిపైనే కేసులు నమోదు చేయడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని విమర్శించారు. నేటికీ తాగే నీళ్ల కోసం, గౌరవప్రదమైన అంత్యక్రియల కోసం దళితులు పోరాడాల్సి రావడం దేశానికే సిగ్గుచేటన్నారు.రాజకీయ పక్షాల మౌనం: ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా దళితుల ఆవేదనను, హక్కులను చిత్తశుద్ధితో పట్టించుకోవడం లేదని నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలకు జెండాలు మోసేది దళిత, బహుజనులేనని, కానీ అధికారం దగ్గరకు వచ్చేసరికి వారి గొంతు నొక్కేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా దళిత, బహుజన సమాజం మేల్కొని తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఏప్రిల్ 2న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గ్రామాలలో 4 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ

ప్రతి మండలంలో కనీసం 100 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి

పన్నూ వసూళ్ల లక్ష్యాలను గ్రామాలలో 100% చేరుకోవాలి

పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, మార్చి-25:(లోకల్ గైడ్)ఏప్రిల్ 2న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాజీవ్ రహదారి పక్కన ఉన్న గ్రామాలలో 4 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్, చెత్త ఎక్కడ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల లోని ఖాళీ స్థలాలలో, రోడ్ల పై ఎవరు చెత్త వేయకుండా చూడాలని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో పెండింగ్ ఫైల్స్ డిస్పోజ్ చేయాలని అన్నారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామ సభ లో కనీసం 200 మంది గ్రామస్థులు పాల్గొనేలా చూడాలని, గత 2 సంవత్సరాల కాలంలో చేపట్టిన పనులు, ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలియజేయాలని అన్నారు.గ్రామంలో రైతు భరోసా, రైతు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి వంటి పథకాల వల్ల ఎంతమంది లబ్ది జరిగిందో స్పష్టంగా ప్రజలకు తెలియాలని, గ్రామ పంచాయతీకి వచ్చిన ఆర్థిక సంఘం నిధులు వాటిని వినియోగిస్తున్న తీరు వివరించాలని అన్నారు. గ్రామసభ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ 16 మండల స్థాయిలో జరిగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ, స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని, మండల స్థాయి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే హాజరయ్యే విధంగా ఆహ్వానించాలని అన్నారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రతి మండలం నుంచి కనీసం 100 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని అన్నారు. నరేగా పనులకు సంబంధించి మెటీరియల్ కాంపోనెంట్ 14 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేసే బిల్లులు ఎవరు ముందు సమర్పిస్తారో వాటిని వెంటనే చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలలో పన్ను వసూలు పై ప్రత్యేక శ్రద్ధ వహించి పన్ను వసూలు లక్ష్యాలను 100% చేరుకోవాలని అన్నారు. ప్రతి వారం ప్రభుత్వ విద్యాసంస్థలు గురుకులాలను సందర్శిస్తూ అక్కడ భోజన నాణ్యతను చెక్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్ జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి ఆర్ డి ఓ కాళిందిని, పిడి హౌసింగ్ రాజేశ్వర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలి

- గ్రామా సభలు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




లోకల్ గైడ్, తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అదనపు కలెక్టర్ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి ల తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 2 నుండి వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు .గ్రామ సభ మరియు మండల ,నియోజకవర్గ పరిదిలో సభలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయం, సన్న బియ్యం బోనస్, రైతు భరోసా, రైతు భీమా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు ఎంత మంది లబ్ది దారులకు అందజేశారు, ఇంకా ఎంత మందికి ఇవ్వ వలసి ఉంది, ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు ఇప్పటి వరకు చేసిన వాటి పూర్తి సమాచారము తో లిస్టు సబ్మిట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సిపి ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18వేలు అమలు చేయాలి - సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చుక్కా మోహన్.




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇస్తామని నమ్మబలికి రెండేళ్లవుతున్న ఆయా వేతనాలను అమలు చేయడం లేదని విమర్శించారు. బుధవారం శివరాం పల్లిలోని రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం లో అధికారులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్ల వేతనాలపై తీర్మానం చేసి వెంటనే ఆయా వేతనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జరుగుతున్నాయి ఆశ వర్కర్లకు సంబంధించిన ఇతర సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరారు. జనవరి ఫిబ్రవరి రెండు నెలల పారితోషకాల ఇప్పటివరకు ఇవ్వక పోవడంతో ఆశా వర్కర్లు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పైన ఈ నెల 28వ తేదీన చలో అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు.

## నేత్ర పర్వంగా సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన. - ఇందిరా నగర్ రామ మందిరంలో పోటెత్తిన భక్తులు.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూరు పట్టణం ఇందిరా నగర్(రాంనగర్)లో సీతారాములు, లక్ష్మణ, హన్మంతుడి విగ్రహ పునఃప్రతిష్టాన ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగాయి. దేవాలయంలో ధ్వజస్థంభ స్థాపన అంగరంగ వైభవంగా జరిగింది.విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం దేవాలయంలో సీతారాము లక్ష్మణ సమేత విగ్రహాతో పాటు హనుమాన్ విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు జరిగాయి. వేద పండితుల ఆధ్వర్యంలో స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టాపనలు నిర్వహించారు.దేవాలయం ప్రాంగణంలో జయ జయ ద్వానాల మద్య ధ్వజ స్థంబ ప్రతిష్టాపన జరిగింది. దేవాలయానికి పోటెత్తిన భక్తులు జై శ్రీరాం.. జైజై శ్రీరాం అంటూ రామ నామాన్ని మార్మోగించారు. దేవాలయంలో విగ్రహాల పునఃప్రతిష్టాపన సందర్భంగా పట్టణంకు చెందిన పలువురు ప్రముఖులు, కౌన్సిలర్లు, రాజకీయ, వివిధ సంఘాల నేతలు దేవాలయంలో స్వామి వార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు.అదేవిధంగా దేవాలయంలో ఉత్సవాల సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. మరోవైపు గురువారం నుంచి దేవాలయంలో సీతారాముల కళ్యాణోత్సవాలు జరుగుతాయని, 27న జరిగే కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని దేవాలయ కమిటి సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## విద్యారంగ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)విద్యారంగాన్ని బలోపేతం చేస్తు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు,భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేస్తు అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్,విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు,ప్రహరీ గోడ ఇతర సౌకర్యాలను కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదులు,భోజనశాల నిర్మాణ పనులు,అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.8వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు.ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు.మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.అంతర్గత రహదారులు,మురుగు కాలువల వ్యవస్థ,నివాస ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,రహదారులు,మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు.లబ్ధిదారులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని,ఆ దిశగా అధికారులు



లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం లంబడితండ (కె) గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,పారిశుద్ధ్య నిర్వహణ,రిజిస్టర్లను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.పెద్దనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో ప్రజా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ వేసవిలో ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆహారాలకు దూరంగా ఉండండి..! కొన్నింటిని మచ్చిక చేసుకోండి..



ఫిబ్రవరి అయిపోయిచ్చింది.. అప్పుడే వేసవి ప్రతాపంప్రారంభమైంది. సన్బర్న్ నెమ్మదిగా పెరుగుతోంది. ఈ ఏడాది ఎండ వేడిమి మరింత పెరిగే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. అందుకు శరీరాన్ని ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలి. వేసవి కాలంలో ఎక్కువగా నూనె, వేపుడు పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది. జంక్ ఫుడ్స్ అనారోగ్యం కలిగిస్తాయి. ముఖ్యంగా వేసవిలో ప్రాసెస్ చేసిన, వేయించిన ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. నూనె పదార్థాలు తీసుకోవడం వల్ల పొట్ట భారంగా మారి జీర్ణక్రియ మందగిస్తుంది. వేసవి కాలంలో టీ, కాఫీలు తాగడం రోజంతా మానేయాలి. వేడి పానీయాల వినియోగాన్ని తగ్గించండి. లేదంటే అనారోగ్య సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. శరీరం అంతర్గత ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ చెదిరిపోతుంది. చికెన్-మటన్ వంటి ఆహారాలు శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. కాబట్టి వేసవిలో మాంసానికి దూరంగా ఉండటం మంచిది. అలాగే స్పైసీ ఫుడ్ ఎక్కువగా తినకూడదు. ఇది అధిక చెమట, నిర్జలీకరణానికి దారితీస్తుంది. కడుపు చల్లగా ఉండేందుకు ఐస్క్రీం, శీతల పానీయాలు వంటివి కూడా తీసుకోవద్దు. ఐస్ క్రీం జీర్ణక్రియ సమయంలో శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. జలుబు, జ్వరం వంటివి ఎటాక్ చేస్తాయి. కాబట్టి ఇలాంటి కృత్రిమ పానీయాలకు దూరంగా ఉండండి.

### వేసవిలో కచ్చితంగా తినాల్సినవి ఇవే..

వేసవిలో ఆహారం తింటూ సులువుగా బరువు తగ్గొచ్చు. వేసవిలో కచ్చితంగా తినాల్సిన ఆహారాలలో సీజనల్ పండ్లయినా పుచ్చకాయలు, మామిడి, బెర్రీలు కచ్చితంగా తినాలి. వాటిలో నీటి శాతం కూడా ఎక్కువ. పైనాపిల్, పీచెస్ వంటివి మన శరీరాన్ని హైడ్రేటింగ్గా ఉంచేందుకు ఉపయోగపడతాయి. అవి తినడం వల్ల అందే క్యాలరీలు తక్కువే. కొవ్వు శాతం సున్నా. వేసవిలో కొబ్బరినీళ్ళకు మించిన ఔషధం లేదు. వీటిలో ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. రోజుకో కొబ్బరి బోండం తాగిన చాలు, రోజంతా శరీరంలో వేడి పెరగకుండా అడ్డుకోవచ్చు. పండ్లు లేదా కూరగాయలతో చేసిన సలాడ్ను రోజూ తినాలి. ఇది తేలికపాటి ఆహారం. శక్తిని మాత్రం అందిస్తుంది.

## ఇదొక్కటి వాడితే చాలు.. చీటికిమాటికీ హాస్పిటల్కు వెళ్లే పనుండదు



ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. చీటికి మాటికి వైద్యుల దగ్గరకు పరుగెడుతూనే ఉంటారు కొందరు. నిజానికి మన వంటిల్లే ఒక దివ్య ఔషధాలయం అని చెప్పవచ్చు. వంటింట్లో ప్రతినిత్యం మనం నిత్యం వాడే పదార్థాల్లోనే చాలా ఔషధాలు ఉన్నాయని మనకు తెలియదు. వాటిలో ముఖ్యమైనది నల్ల జీలకర్ర. ఈ ఒక్కటి మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే ప్రతిసారీ వైద్యుల వద్దకు పరుగెత్తే అవసరం ఉండదంటున్నారు ఆహార నిపుణులు. ఈ నల్ల జీలకర్రను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి. నల్ల జీలకర్రలో విటమిన్ ఏ, సీ, బీ, ఫాస్పరస్ వంటివి పుష్కలంగా ఉన్నాయి. నల్లజీలకర్రను ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా వాడుతుంటారు. ఉదయాన్నే నల్లజీలకర్రను తీసుకోవడం వల్ల అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. నల్లజీలకర్ర వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. నల్లజీలకర్ర వాడటం వల్ల రక్త క్యాన్సర్ కణాల అభివృద్ధిని ఆపుతుంది. . శరీరంలో బ్యాక్టీరియాను చంపుతుంది. న్యుమోనియా, చెవి సమస్యలు రావు. నల్ల జీలకర్రను ఆయుర్వేదంలో ఎక్కువగా వినియోగిస్తారు.

## బాబోయ్.. ప్లాస్టిక్ భూతం పగబడుతోంది..! కడుపులో పిండాన్నీ వదలక వెంటాడుతోంది.. శాస్త్రవేత్తల ఆందోళన



సామాన్యుడు తన దైనందిన జీవితంలో ప్లాస్టిక్పై పూర్తిగా ఆధారపడి జీవిస్తున్నాడు. ఉదయం నిద్రలేచి నీళ్లు తాగింది మొదలు.. రాత్రి నిద్రపోయే వరకు ప్రతి పనిలో ప్లాస్టిక్ వాడకం తప్పనిసరి అయిపోయింది. వాటర్ బాటిల్స్, టీ కప్పులు, టీ బ్యాగులు, వాషింగ్ పౌడర్, కాస్మెటిక్ ఉత్పత్తులు మొదలైన వాటిలో కూడా ప్లాస్టిక్ కనిపిస్తుంది. మానవ శరీరానికి ప్రమాదకరమైన మైక్రోప్లాస్టిక్ వీటిలో ఉంటుంది. దీనిపై పరిశోధన చేసేందుకు ఓ టూల్ వచ్చింది. న్యూ మెక్సికో హెల్త్ సైన్సెస్ యూనివర్శిటీలోని శాస్త్రవేత్తలు ఈ మైక్రోప్లాస్టిక్‌లు మానవుని మావిలో ఎన్ని ఉన్నాయో పరీక్షించడానికి ఈ కొత్త సాధనాన్ని ఉపయోగించారు. టాక్సిలాజికల్ సైన్సెస్ జర్నల్లో ప్రచురితమైన వివరాల ప్రకారం.. సైంటిస్టులు 62 మంది గర్భిణుల శాంపిళ్లను పరిశీలిస్తే ప్రతి గ్రాము కణజాలంలో 6.5 నుంచి 790 మైక్రోగ్రాముల మైక్రో ప్లాస్టిక్ కనిపించింది. వాతావరణంలో మైక్రోప్లాస్టిక్ పరిమాణం పెరుగుతుండడం, ఆరోగ్యంపై ప్రభావం చూపడం ఆందోళన కలిగిస్తోంది. గర్భిణుల్లో మైక్రోప్లాసిక్ రేణువులు పెరుగుతున్నాయంటూ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పరికరం ద్వారా గర్భిణుల మావిలో మైక్రోప్లాస్టిక్ అవశేషాలు గుర్తించినట్టు న్యూ మెక్సికో హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీ సైంటిస్టులు వెల్లడించారు. ఇలాంటి ప్రమాదకర మైక్రోప్లాస్టిక్ ప్లాసెంటాపై ప్రభావం చూపితే, అది భూమిపై ఉన్న అన్ని క్షీరదాలపై ప్రభావం చూపుతుందని పరిశోధనకు నేతృత్వం వహించిన మాథ్యూ కాంపెన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వాతావరణంలో కనిపించే మైక్రోప్లాస్టిక్‌లు దాదాపు 40 నుంచి 50 ఏళ్ల నాటివి కావచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, మన శరీరంలోని మైక్రోప్లాస్టిక్‌ల సాంద్రతలు పెరగడం వల్ల ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి, పెద్దప్రేగు క్యాన్సర్, స్పెర్మ్ కౌంట్ తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉండవచ్చని మాథ్యూ కాంపెన్ చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యం సమస్య మరింత తీవ్రమవుతోందని పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. మనం దానిని ఆపకపోతే పర్యావరణంలో మరింత ప్లాస్టిక్ ప్రమాదం మరింతపెరిగిపోతుందని హెచ్చరించారు.

## వేడి నీటిని అతిగా తాగుతున్నారా.. జాగ్రత్త! నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..?



సాధారణంగా ప్రతి రోజూ ఉదయం గోరువెచ్చని నీరు తాగటం చాలా మందికి అలవాటు ఉంటుంది. అలాగే కొందరు వామ్‌వాటర్‌లో నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతుంటారు. ఇలాంటి అలవాట్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయిన భావిస్తారు. వేడి నీరు తాగటం వల్ల బరువు తగ్గుతారని, ఫ్లూ ఇన్ఫెక్షన్స్ నుంచి బయటపడవచ్చునని భావిస్తారు.. అంతేకాకుండా వేడి నీటి అలవాటుతో మలబద్ధకం సమస్య కూడా దూరమవుతుంది. అయితే, వేడినీరు ఎక్కువగా తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ మందగిస్తుంట. ప్రతిరోజు అన్నీ సమయాల్లో వేడి నీరు తాగితే శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా వేడి నీరు తాగడం వల్ల మెదడు కణాల వాపుకు కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఇది మానసిక సమస్యలకు దారి తీస్తుందని చెప్తున్నారు. సాధారణంగా నీటిని రోజుకు 4 లేదా 5 లీటర్లు తగాల్సివుంటుంది. ఇలా తాగడం వల్ల శరీరంలోని అవయవాల పని తీరు సక్రమంగా జరుగుతుంది. కానీ సాధారణ నీటికి బదులుగా వేడినీటిని తరచూ తాగితే శరీరానికి అవసరమైన మోతాదులో నీరు త్రాగలేము. తద్వారా అదనపు సమస్యలు ఉత్పన్నమవుతాయి. ముఖ్యంగా వేడి నీరు ఎక్కువగా తాగటం వల్ల శరీరం బద్ధకంగా మారిపోతుంది. అంతే కాకుండా మైగ్రీన్, తలనొప్పి, ఒళ్ళునొప్పులు వంటి సమస్యలు కూడా ఏర్పడతాయట. ఇంకా వేడి నీటిని అధికంగా తాగితే అన్నవాహికలోని సున్నితమైన కండరాలు దెబ్బతినే ప్రమాదం ఉందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. వేడినీరు తరచూ తాగడం వల్ల పెదాలు, గొంతు పొడిబారుతుంది. అంతే కాకుండా దంతాలకు తరచూ వేడినీరు తాకితే ఏనామిల్ పొర దెబ్బతిని పంటినొప్పి వంటి సమస్యలు ఉత్పన్నమౌతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి అధికంగా వేడి నీరు తాగకుండా కేవలం అనారోగ్యం బారిన పడినప్పుడు గోరు వెచ్చని నీరు త్రాగడం.. మిగిలిన సమయాల్లో కాచి చల్లార్చిన నీరు త్రాగడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

# దానిమ్మ తొక్కలతో టీ, అద్భుత ప్రయోజనాలు



దానిమ్మ గింజలతో మంచి ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శరీరం అంతటా రక్త ప్రసరణను మెరుగు పరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలాగే రక్తహీనతతో బాధపడేవారికి దానిమ్మ గింజల జ్యూస్ బాగా ఉపయోగపడతాయి. అలాగే దానిమ్మ తొక్కలతో చేసిన టీ రెగ్యులర్గా తీసుకుంటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మరి దానిమ్మ టీ ఎలా చేసుకోవాలో ఒకసారి చూద్దాం. దానిమ్మ తొక్కల్లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలుతో దానిమ్మ తొక్కలతో తయారు చేసిన టీని తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బాడీలోని మలినాల్ని బైటికి పంపించేందుకు, జలుబు దగ్గు, చర్మ సమస్యలు, జుట్టు రాలడానికి చికిత్స చేయడంలో సహాయపడతాయంటున్నారు నిపుణులు ఇంకా మధుమేహం, రక్తపోటు , కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో కూడా హెల్ప్ చేస్తుంది. దానిమ్మ తొక్కల టీ తయారీ: దానిమ్మ కాయనుంచి వలిచిన తొక్కల్ని శుభ్రంగా కడిగి తొక్కలను ఎండబెట్టాలి. ఇతర సందర్భాల్లో, మైక్రోవేవ్ ఉపయోగించి వేడి చేయవచ్చు. ఆ తరువాత, పీల్స్ బాగా చూర్ణం చేయాలి. దీన్ని తడి లేని సీసాలో నిల్వ ఉంచుకోవచ్చు. ఒక కప్పు నీటినిలో టీస్పూన్ దానిమ్మ తొక్కలను వేసి బాగా మరిగించాలి. దీన్ని చక్కగా వడకట్టి, రుచికి తగినట్టుగా తేనె కలుపుకొని తాగాలి. ఈ టీని రెగ్యులర్ గా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. బాడీ డీటాక్స్‌పై: విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. శరీరంలోని నెగిటివ్ టాక్సిన్‌లను బయటకు పంపడంలో సహాయపడుతుంది. చర్మాన్ని బాగా హైడ్రేట్ గా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. వైరల్ జ్వరం, దగ్గు, గొంతు నొప్పి , సాధారణ జలుబు నివారణలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన దంతాలు: దానిమ్మ తొక్కలతో తయారు చేసిన టీ తాగడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది: దానిమ్మ తొక్కల్లో టానిన్లతో పేగుల్లో మంట తగ్గుతుంది. పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తాన్ని కూడా శుభ్రపరుస్తుంది.

### కాబోయే తల్లులకూ మేలు

చివరగా, గర్భిణీ స్త్రీలకు దానిమ్మ తొక్క చాలా మంచిదట. ముఖ్యంగా గర్భధారణ ప్రారంభంలో దాని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణం పాలీఫెనోలిక్ సమ్మేళనాలు ఫోలిక్ యాసిడ్ , విటమిన్ సీ ఎదుగుతున్న పిండానికి సరైన పోషకాహారాన్ని అందిస్తుంది. గర్భిణీ స్త్రీలు జీర్ణక్రియ సమస్యలను నివారిస్తుంది. ఇంకా పిగ్మెంటేషన్, జుట్టు రాలడం సమస్య ఉన్నవారు కూడా దానిమ్మతొక్కల టీని సేవించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## చేపలను తినలేరా.. అయితే ఈ 13 ఫుడ్స్‌పై ఒక లుక్కేయండి..!



మన శరీరానికి అవసరమయ్యే పోషకాల్లో ప్రోటీన్ కూడాఒకటి. కణాల పెరుగుదలకు వాటి నిర్మాణానికి, ఎముకలను ధృడంగా ఉంచడంలో, హార్మోన్లను ఉత్పత్తిలో, ఎంజైమ్ ల తయారీలో ఇలా అనేకరకాలుగా ప్రోటీన్ మనకు సహాయపడుతుంది. మన శరీరానికి ప్రోటీన్ ఎంతో అవసరం. మన శరీరానికి ఒక కిలో బరువుకు ఒక గ్రాము ప్రోటీన్ అవసరమవుతుంది. అయితే ప్రోటీన్ కలిగిన ఆహారం అనగానే అందరికి చేపలే గుర్తుకు వస్తాయి. చేపలల్లో ప్రోటీన్ ఉన్నప్పటికి అందరూ వీటిని ఆహారంగా తీసుకోలేరు. చేపల కంటే ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలు కూడా అనేకంగా ఉంటాయి. చేపలు వంటి మాంసాహారంతో పాటు వృక్ష సంబంధిత ఆహారాల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మనం మన శరీరంలో ప్రోటీన్ లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు. చేపల కంటే ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో సోయాబీన్స్ కూడా ఒకటి. 100గ్రాముల సోయాబీన్స్ లో 36 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. చికెన్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల చికెన్ లో 31 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఫిట్ గా ఉండాలనుకునే వారు చికెన్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. పల్లీలల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల పల్లీలల్లో 25 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పల్లీలను నానబెట్టి లేదా ఉడికించి తీసుకోవడం వల్ల ప్రోటీన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. కోడిగుడ్డులో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాములకు గాను 13గ్రాముల ప్రోటీన్ ను గుడ్లు అందిస్తాయి. వీటిని ఉడికించి తీసుకోవడం మంచిది. బాదంపప్పులను తీసుకోవడం వల్ల కూడా మనం తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. 100 గ్రాముల బాదంపప్పులో 21గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని నీటిలో నానబెట్టి పైన పొట్టును తీసేసి తినడం వల్ల ప్రోటీన్ తో పాటు ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. పాల నుండి తయారు చేసే చీజ్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల ప్రోటీన్ లో 11గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. చీజ్ ను సలాడ్ వంటి వాటితో కలిపి తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యాన్ని పొందవచ్చు. శనగలల్లో కూడా ప్రోటీన్ ఉంటుంది. 100గ్రాముల శనగలల్లో 19 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని ఉడికించి సలాడ్, సూప్ లేదా కూరగా చేసి తీసుకోవడం వల్ల తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. ప్రోటీన్ కలిగి ఉండే ఆహారాల్లో గుమ్మడిగింజలు కూడా ఒకటి. 100గ్రాముల గుమ్మడి గింజలల్లో 19గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. సలాడ్స్, పెరుగు, ఓట్ మీల్ వంటి వాటిపై ఈ గింజలను చల్లి తీసుకోవచ్చు. పెరుగులో కూడా ప్రోటీన్ ఉంటుంది . 100 గ్రాముల పెరుగులో 11 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పెరుగును తీసుకోవడం వల్ల ప్రోటీన్ తో పాటు క్యాల్షియం వంటి ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. పప్పులల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాములకు గానూ 9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. రోజూ మన భోజనంలో పప్పుదినుసులు ఉండేలా చూసుకోవడం వల్ల ప్రోటీన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. ఇక పాలల్లో కూడా ప్రోటీన్ ఉంటుంది. 100 గ్రాముల పాలల్లో 8గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఓట్స్ కూడా ప్రోటీన్ ను కలిగి ఉంటాయి. 100గ్రాముల ఓట్స్ లో 26గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఈ విధంగా ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మనం ప్రోటీన్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఇతర పోషకాలను కూడా పొందవచ్చు.

## అధిక ప్రోటీన్లు కూడా ఆరోగ్యానికి హానికరమే.. గుండె, కిడ్నీ, కాలేయంపై ఎపెక్ట్ అన్న సంగతి తెలుసా..



శరీరాన్ని ఫిట్‌గా ఉంచడంలో ప్రోటీన్ చాలా ముఖ్యమైనది. కండరాల నిర్మాణానికి, బలాన్ని పెంపొందించడానికి, శరీర పోషణను నిర్వహించడానికి ప్రోటీన్ అవసరం. అందువల్ల రోజువారీ ఆహారంలో ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలైన గుడ్లు, చేపలు, మాంసం, పాలు, పాల ఉత్పత్తులు, కూరగాయలు, పండ్లను చేర్చుకోవాలి. ఇటీవలి అధ్యయనం ప్రకారం అధిక ప్రోటీన్ తీసుకోవడం గుండెకు ప్రమాదకరం. అధిక ప్రోటీన్ గుండెపై మాత్రమే కాదు.. కాలేయం, మూత్రపిండాలపై కూడా ప్రభావితం చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం అదనపు ప్రోటీన్ శరీరంలోకి ప్రవేశించినప్పుడు గుండెకు అనుసంధానించబడిన ధమనుల లోపల ప్రోటీన్ నిక్షేపాలు పేరుకు పోతాయి. ఫలితంగా ధమనులలో రక్త ప్రసరణలో ఇబ్బంది ఏర్పడుతుంది. దీంతో హార్ట్ స్ట్రోక్, ఇతర గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. చాలా మంది ఎక్కువ ప్రోటీన్ పొందడానికి రెడ్ మీట్ లేదా ప్రోటీన్ సప్లిమెంట్స్ ఎక్కువగా తీసుకుంటారు. అయితే చాలా మందికి అవి అదనపు ప్రోటీన్లు కలిగి ఉన్నాయనే విషయం తెలియదు. దీంతో కొందరిలో అధిక ప్రోటీన్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి గుండెకే కాదు, శరీరానికి అవసరమైన అదనపు ప్రొటీన్లు శరీర బరువును పెంచుతాయి. అదనపు ప్రోటీన్ శరీరంలోకి ప్రవేశించినప్పుడు అదనపు అమైనో ఆమ్లాలు స్రవిస్తాయి. ఇవి శరీరంలో కొవ్వుగా నిల్వ చేయబడతాయి. దీనివల్ల శరీరంలో కొవ్వు, బరువు పెరుగుతాయి అదనపు ప్రోటీన్ కాలేయాన్ని కూడా పరోక్షంగా ప్రభావితం చేస్తుంది. ప్రోటీన్లు అధికంగా ఉండే వండిన ఆహారం లేదా ఎక్కువ పాల పదార్థాలను తీసుకోవడం వలన ఫైబర్ లోపానికి కారణాలలో ఒకటి. ఫైబర్ తక్కువగా ఉంటే విరేచనాలకు కారణమవుతుంది. అంతేకాదు మలబద్ధకం సమస్యకు కారణం శరీరంలోని అదనపు ప్రోటీన్ కూడా ఒకటి. అధిక ప్రోటీన్లు మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగిస్తాయి. ఎక్కువ సేపు ప్రోటీన్లు శరీరంలో పేరుకుపోతే కిడ్నీ సంబంధిత సమస్యలు వస్తాయి. దీంతోపాటు జలుబు, తలనొప్పికి కూడా అధిక ప్రోటీన్లు కారణమని తాజా పరిశోధన నివేదిక వెల్లడించింది ప్రొటీన్ల లోపం మైకము, బలహీనత కలిగిస్తుంది. అదేవిధంగా శరీరంలోని అదనపు ప్రొటీన్లు కూడా ఇటువంటి సమస్యలను కలిగిస్తాయి. మలబద్ధకం, తరచుగా పొడి గొంతు కూడా అదనపు ప్రోటీన్ల వల్ల సంభవించవచ్చు. కనుక కండలు తిరిగిన లుక్ కోసం జిమ్ కు వెళ్లేవారు లేదా ప్రోటీన్ సప్లిమెంట్లు తీసుకునే వారు డాక్టర్ లేదా న్యూట్రిషనిస్ట్ సలహా మేరకు అవసరమైన మోతాదులోనే తీసుకోవాలి.

## ఎండు ద్రాక్షతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



ఫీచర్స్ : డ్రై ఫ్రూట్స్, నట్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే ఈ రెండింటినీ రోజువారీ డైట్ లో చేర్చుకోవడం మంచిది. ఎండుద్రాక్షలు కూడా గుణాల నిధి, ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. ఖీర్, వెర్మిసెల్లి, హల్వా మొదలైన అనేక ఇంటి వంటలలో రుచిని పెంచేందుకు ఎండుద్రాక్షలను ఉపయోగిస్తారు. నీళ్లలో నానబెట్టిన ఎండుద్రాక్షను ప్రతిరోజూ ఉదయం తింటే, అది ఆరోగ్యానికే కాకుండా మీ చర్మానికి, జుట్టుకు కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

### రైసిన్ న్యూట్రిషన్..

ఎండుద్రాక్ష పోషక విలువల పరంగా ఎంతో గొప్పది. ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బి-6, మాంగనీస్, ఐరన్, పొటాషియం, కాపర్ వంటి పోషకాలు ఇందులో లభిస్తాయి. అదే సమయంలో నీటిలో నానబెట్టి తినడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

### రోగ నిరోధక శక్తి బలపడుతుంది..

ఎండుద్రాక్షలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ నానబెట్టిన తర్వాత వాటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. తద్వారా సీజనల్ వ్యాధులు, ఫ్లూ మొదలైన వాటి నుండి రక్షిస్తుంది.

### రక్తహీనతను నివారిస్తుంది..

ఎండుద్రాక్షలో ఎక్కువ మొత్తంలో ఐరన్ లభిస్తుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి అవుతుంది. శరీరంలో రక్తహీనత లోపం ఉండదు. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే ఎండు ద్రాక్షను తీసుకోవాలి.

### హృదయం ఆరోగ్యానికి..

పొటాషియం ఎండుద్రాక్షలో లభిస్తుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. తద్వారా మీ గుండెను ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణక్రియ మెరుగుపడటం..

ప్రతిరోజూ ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ ఉంటుంది. దీనితో మీరు అజీర్ణం, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి బయటపడొచ్చు.

### బరువు తగ్గడంలో సహాయం..

ప్రతిరోజూ ఉదయం కొద్దిగా నానబెట్టిన ఎండుద్రాక్ష లేదా దాని నీటిని తాగడం వల్ల బరువు తగ్గుతారు. డైటింగ్ లో ఉన్నవారు ఉదయాన్నే నానబెట్టిన ఎండు ద్రాక్షను తినవచ్చు. మోతాదుకు మించి ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారని వైద్యనిపుణులు చెబుతున్నారు.

### చర్మం ఆరోగ్యం కోసం..

ఎండుద్రాక్షలో ఉండే మూలకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది మీ చర్మం పై మచ్చలను తొలగిస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షను తినడం వల్ల కొల్లాజెన్‌ను పెంచుతుంది. ఇది చర్మాన్ని మెరిసేలా, యవ్వనంగా ఉంచుతుంది.

### ఎముకలు దృఢంగా మారతాయి..

క్యాల్షియం ఎండుద్రాక్షలో కూడా ఉంటుంది. కాబట్టి దీని వినియోగం మీ ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం బలమైన విత్తడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

### కాలేయానికి ప్రయోజనకరమైనది..

ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం లేదా దాని నీటిని తాగడం మీ కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే దాని వినియోగం కాలేయాన్ని నిర్విషీకరణ చేస్తుంది.

### శక్తి ..

నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల మీ శక్తిని కూడా కాపాడుకోవచ్చు. రోజంతా ఫిట్‌గా ఉండేందుకు మీ ఆహారంలో ఎండుద్రాక్షను చేర్చుకోవడం మంచి ఎంపిక.

ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ..

ఎండుద్రాక్షలో ఉండే మూలకాలు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఇది మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ముఖ్యం..

ఏదైనా పరిమిత పరిమాణంలో తీసుకోవడం అవసరం, అదే నియమం ఎండుద్రాక్షకు కూడా వర్తిస్తుంది. సహజ చక్కెర ఎండుద్రాక్షలో కనిపిస్తుంది. కాబట్టి రక్తంలో చక్కెర అధికంగా ఉన్నవారు ఖాళీ కడుపుతో తినకూడదు. అదే సమయంలో, ప్రతిరోజూ 5 నుండి 10 ఎండుద్రాక్షలు సరిపోతాయి. దీని కంటే ఎక్కువ ఎండు ద్రాక్ష తినడం మానుకోవాలి.

# టాలీవుడ్ హీరోలు.. ఇప్పుడందరికీ ఒకటే స్ట్రాటజీ!




తటాలీవుడ్ హీరోల్లో ఇప్పుడు అనేక మంది తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఓకే చెప్పిన ప్రాజెక్టుల షూటింగ్స్ లో పాల్గొంటున్నారు. ఆయా చిత్రాలు ఇంకా సెట్స్ పై ఉండగానే.. కొత్త ప్రాజెక్టులను కూడా లైన్ లో పెడుతున్నారు. ఇప్పటికే వర్క్ చేస్తున్న సినిమాలు కంప్లీట్ అవ్వగా.. కొత్త చిత్రాలు మొదలు పెడుతున్నారు. అయితే ఆ కొత్త సినిమాలు ఫిక్స్ చేయడంలో ఇప్పుడు టాలీవుడ్ హీరోల్లో చాలా మంది ఒకటే స్ట్రాటజీ ఫాలో అవుతున్నారు. అదేంటంటే.. ఇప్పటికే తమ హిట్స్ అందించిన దర్శకులకు మళ్లీ ఛాన్స్ ఇస్తున్నారు. వారితో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. మరి ఆ హీరోలు ఎవరు? ఏ డైరెక్టర్ ర్ ఆయన హీరోలు వర్క్ చేస్తున్నారు? ముందుగా మెగాస్టార్ చిరంజీవి గురించి చెప్పుకుంటే.. ప్రస్తుతం మన శంకర వరప్రసాద్ గారు మూవీ చేస్తున్న ఆయన.. తన డైరెక్టర్ బాబీతో వర్క్ చేయనున్నారు. ఇప్పటి వారి కాంబినేషన్ లో వచ్చిన వాల్తేరు వీరయ్య సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు మరోసారి వారిద్దరూ జతకట్టారు. త్వరలోనే ఆ సినిమా మొదలుకానుంది. నందమూరి బాలకృష్ణ మరికొద్ది గంటల్లో అఖండ 2 సీక్వెల్ తో రానుండగా.. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో కొత్త మూవీ మొదలుపెట్టారు. ఇప్పటికే బాలయ్యకు వీర సింహా రెడ్డితో సూపర్ హిట్ ను అందించారు గోపీచంద్. ఇప్పుడు మరోసారి ఆయనతో వర్క్ చేసే ఛాన్స్ అందుకున్నారు. రీసెంట్ గా పూజా కార్యక్రమాలు జరిగాయి. మరో సీనియర్ హీరో వెంకటేష్.. ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో బిజీగా గడుపుతున్నారు. ఆ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్న ఆయన.. ఆ తర్వాత F2, F3, సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలతో హిట్స్ అందించిన అనిల్ రావిపూడితో వర్క్ చేయనున్నారు. అయితే మన శంకర వర ప్రసాద్ కూడా ఆయనే తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం పెద్ది మూవీతో బిజీగా ఉన్న రామ్ చరణ్.. ఆ తర్వాత సుకుమార్ తో పనిచేయనున్నారు. ఇప్పటికే వారి కాంబోలో వచ్చిన రంగస్థలం సూపర్ హిట్ గా నిలిచింది. అదే సమయంలో దసరాతో సూపర్ హిట్ ఇచ్చిన శ్రీకాంత్ ఓదెలతో ది ప్యారడైజ్ చేస్తున్నారు నాని. టాక్సీవాలాతో విజయం అందించిన రాహుల్ సాంకృత్యాన్ తో విజయ్ దేవరకొండ ఇప్పుడు మరో మూవీ చేస్తున్నారు. అలా చాలా మంది హీరోలు ఇప్పుడు తమకు విజయం అందించిన దర్శకులతో పని చేస్తున్నారు. అందుకు ముఖ్య కారణం కంఫర్ట్ అని పలువురు చెబుతుండగా.. స్ట్రాటజీ అని మరికొందరు అంటున్నారు. ఏదేమైనా తమకు హిట్స్ ఇచ్చిన డైరెక్టర్స్ తో మళ్లీ సినిమాలు చేస్తున్న ఆయా హీరోలు.. ఎలాంటి విజయాలు అందుకుంటారో చూడాలి.



# చరణ్ తో సుకుమార్ స్టైలిష్ చిత్రమా?

ఆర్సీ 17 సుకుమార్ దర్శ కత్వం లో లాక్ అయిన సంగతి తెలి సిందే. - రంగస్థలం - తర్వాత సుకుమార్ మరోసారి చరణ్ తో ముందు కెళ్తున్నాడు. - రంగస్థలం - బ్లాక్ బస్టర్ అయిన నేపథ్యంలో ఈసారి ఎలాంటి కథాంశంతో ముంద కెళ్తున్నారు? అన్న దానిపై చాలా సందేహాలు న్నాయి. కానీ బలంగా వినిపిస్తోన్న మాట మాత్రం రంగస్థలానికి సీక్వెల్ అనే ప్రచారం తొలి నుంచి జరుగు తోంది. - రంగస్థలం - ప్రీక్వెల్ లేదా? సీక్వెల్ అవ్వొచ్చు అన్నది ఫిలిం సర్కిల్స్ లో సైతం జరుగుతోన్న డిస్కషన్. సుకుమార్ గత సినిమా - పుష్ప కూడా రా అండ్ రగ్గడ్ కాన్సెప్ట్ తో పాన్ ఇండియా కి యనెక్ట్ అవ్వ డంతో? అదే తరహాలోనే ఆర్సీ 17 ఉంటుందని మెగా అభిమానుల్లోనూ డిస్కషన్ జరుగుతోంది. కానీ అసలు సంగతి ఇదీ అంటూ మరో కొత్త వార్త తెరపైకి వచ్చింది. సుకుమార్ ఈ చిత్రాన్ని ఏకంగా ఇంటర్నేషనల్ మార్కెట్ కి కనెక్ట్ అయ్యే పాయింట్ తోనే స్క్రిప్ట్ సిద్దం చేసాడని వినిపిస్తోంది. గ్లోబల్ స్థాయిలో చరణ్ కు ఉన్న ఇమేజ్ ను బేస్ చేసుకుని కథలో చాలా మార్పులు చేసాడుట. ఈ చిత్రాన్ని తెలుగులోనే కాకుండా ఇంగ్లీష్ లో కూడా తెరకెక్కించాలన్నది సుకుమార్ ప్లాన్ గా లీకైంది. హాలీవుడ్ రేంజ్ లో సుకుమార్ ప్లానింగ్ ఉందని ఆయన సన్నిహితుల నుంచి తెలిసింది. లెక్కలు మాష్టారు ఓ యూనిక్ పాయింట్ తో స్టైలిష్ గా కథని మలిచారుట. చరణ్ రోల్ చాలా స్టైలిష్ గా కొత్తగా ఉంటుందిట. పునర్నవి ఈ సినిమా షూటింగ్ కూడా విదేశాల్లో ఎక్కువగా జరుగు తుందని..దీనిలో భాగంగా ఆస్ట్రేలియాలో మేజర్ పార్ట్ షూటింగ్ ప్లాన్ చేస్తున్నారుట. ఈ కథకు ఎలాంటి పీరి యాడిక్ టచప్ ఉండదంటున్నారు. మొత్తానికి ఈ ప్రచా రం లో నిజమెంతో గానీ సుకుమార్ ప్లానింగ్ మాత్రం నెక్స్ట్ లెవల్లోనే కనిపిస్తోంది. ప్రధానంగా చరణ్ గ్లోబల్ ఇమేజ్ ని బేస్ చేసుకుని రాస్తోన్న కథగా తెలుస్తోంది. - ఆర్ ఆర్ ఆర్ - సినిమా తర్వాత రామ్ చరణ్ కు హాలీవుడ్ డైరెక్టర్లు సినిమా ఆఫర్ చేసిన సంగతి తెలిసిందే. కానీ చరణ్ మాత్రం సున్నితంగా వాటిని తిరస్కరించాడు. తానేం చేసినా మాతృభాష నుంచే అంటూ వెనక్కి తగ్గాడు. ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా సుకుమార్ శిష్యుడు బుచ్చి బాబు - పెద్ది - చిత్రాన్ని తెరకె క్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా భాగం షూ టింగ్ పూర్తయింది. డిసెంబర్ ముగిం పుకల్లా క్లైమాక్స్ కు చేరుతుంది. అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభమ వుతాయి. సినిమా రిలీజ్ తేదీని కూడా ప్రకటి ంచిన సంగతి తెలి సిందే. మార్చి 27న పాన్ ఇండి యాలో రిలీజ్ చేయ నున్నారు. అనంతరం సుకు మార్ ప్రాజెక్ట్ గురించి మరి న్ని విషయాలు తెలిసే అవకాశం ఉంది.




# అవార్డ్స్ ఫంక్షన్ లో రకుల్.. ట్రెండీ లుక్ లో దర్శనమిస్తూ..

రకుల్ ప్రీత్ సింగ్.. తెలుగు, తమిళ, కన్నడ,హిందీ భాషల్లో పేరున్న హీరోయిన్.. పాకెట్ మనీ కోసం సినిమాల్లోకి వచ్చి అదే తన వృత్తిగా మార్చుకుంది.. అలా 2009లో వచ్చిన కన్నడ గిల్లి సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది రకుల్ ప్రీత్ సింగ్. ఈ సినిమాలో అనిత అనే పాత్రలో మెరిసింది.ఆ తర్వాత కెరటం అనే సినిమాతో టాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చింది.అయితే రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో తన అందంతో అందరిని అట్రాక్ట్ చేసింది. తాజాగా ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో పాల్గొన్న రకుల్ ప్రీత్ సింగ్ తన డ్రెస్సింగ్ స్టైల్ తో అక్కడున్నవారిని కట్టిపడేసింది.. ఫుల్ లెన్త్ ఫ్రాక్ ధరించిన రకుల్ ప్రీత్ సింగ్.. ఓ అవార్డు అందుకోవడం కోసం వెళ్ళినట్టు అర్థమవుతుంది. అంతేకాదు ఈ అవార్డ్స్ ఫంక్షన్లో రకుల్ ప్రీత్ సింగ్ అవార్డు అందుకున్న ఫోటో కూడా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. విషయంలోకి వెళ్తే.. రీసెంట్గా రకుల్ ప్రీత్ సింగ్.. అజయ్ దేవగన్ హీరోగా వచ్చిన దేదే ప్యార్ దే -2 సినిమాలో హీరోయిన్ గా నటించిన సంగతి మనకు తెలిసిందే. ఈ సినిమాలో ఆయేషా అనే పాత్రలో రకుల్ నటించింది.అయితే ఈ సినిమాలో నటించినందుకు గానూ తనకు మొట్టమొదటి అవార్డు వచ్చిందని రకుల్ తన సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని షేర్ చేసుకుంది. అవార్డ్ ఫంక్షన్ కి వెళ్లిన ఫోటోలను షేర్ చేయడమే కాకుండా దేదే ప్యార్ దే -2 సినిమాలోని ఆయేషాకి మొదటి అవార్డు వచ్చింది. ప్రధాన పాత్రలో ఈ సంవత్సరం అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చినందుకు.. ఈ అవార్డు వచ్చిందని థాంక్స్ చెప్తూ లవ్ సింబల్ ని పెట్టి క్యాప్షన్ లో రాసుకువచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ ఫోటోలో రకుల్ ప్రీత్ సింగ్ అందానికి ప్రతి ఒక్కరు ఫిదా కావాల్సిందే అంటూ ఫోటోలు చూసిన నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అంతేకాదు రకుల్ అందానికి ఫైర్ ఎమోజీలను కామెంట్ల రూపంలో తెలియజేస్తున్నారు. రకుల్ వేసుకున్న ఆ డ్రెస్ డిజైన్ అద్భుతంగా ఉండడంతో చాలామందికి ఆ డ్రెస్ తెగ నచ్చేసింది.. దీంతో ఈమె డ్రెస్సింగ్ స్టైల్ పై కూడా కామెంట్లు చేస్తున్నారు.. రకుల్ ప్రీత్ సింగ్ సినిమాల విషయానికి వస్తే.. కెరటం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రకుల్ కి వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమా హిట్ ఇచ్చింది.ఈ సినిమా తర్వాత రకుల్ కెరియర్ పీక్స్ కి వెళ్ళిపోయింది. ఎటు చూసినా సరే వరుస హిట్స్ పడిపోయాయి. అలా తెలుగు , తమిళ, కన్నడ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణించింది. కానీ ఆ తర్వాత ఈ హీరోయిన్ చేసిన సినిమాలు ఒక్కొక్కటిగా ఫ్లాప్స్ అవుతూ వచ్చాయి. దాంతో సౌత్ ఇండస్ట్రీలో పూర్తిగా అవకాశాలు కరువయ్యాయి. అంతేకాకుండా ఎప్పుడైతే నటుడు,నిర్మాత అయినటువంటి జాకీ భగ్నాని ని పెళ్లాడిందో అప్పటినుండి రకుల్ ఎక్కువగా బాలీవుడ్ ఇండస్ట్రీకే పరిమితం అయిపోయింది. అలా హిందీలో పలు సినిమాలు చేస్తూ రాణిస్తోంది. ఈ మధ్యనే దే దే ప్యార్ దే -2అనే మూవీతో మనల్ని అలరించింది. త్వరలోనే ఈ హీరోయిన్ కొత్త సినిమాలతో కూడా మన ముందుకు రాబోతుంది.ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ చేతిలో ఇండియన్ 3 సినిమా ఉంది.





# నాని సినిమా ముందే ఖర్చీఫ్ వేస్తున్న నెట్ ఫ్లిక్స్..?




న్యాచురల్ స్టార్ నాని సినిమా అంటే చాలు ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ ముందే రైట్స్ కొనేస్తుంది. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న ది ప్యారడైజ్ సినిమాకు భారీ డీల్ సెట్ చేసుకుంది నెట్ ఫ్లిక్స్. నాని సినిమాలు నెట్ ఫ్లిక్స్ లో మంచి వ్యూస్ రాబడుతున్నాయి. అంతేకాదు తన రేంజ్ కి తగిన సినిమాలతో నాని కాన్ స్టంట్ హిట్ మేనియా కొనసాగిస్తున్నాడు. అటు థియేట్రికల్ లో సక్సెస్ సాధిస్తున్న నాని సినిమాలు ఓటీటీ రిలీజ్ తర్వాత డబల్ హిట్ అనిపించుకుంటున్నాయి. ఓటీటీలో రిపీటెడ్ గా చూసేలా నాని సినిమాల కంటెంట్ ఉంటున్నాయి. అందుకే నాని సినిమాలను మిగతా ఓటీటీలు పోటీకి రాకముందే నెట్ ఫ్లిక్స్ ఖర్చీఫ్ వేస్తుంది.

నాని సుజీత్ సినిమా రైట్స్..

ఈ క్రమంలో ది ప్యారడైజ్ సినిమా డిజిటల్ రైట్స్ సొంతం చేసుకుంది నెట్ ఫ్లిక్స్. ఐతే ప్యారడైజ్ మాత్రమే కాదు నెక్స్ట్ నాని చేయబోతున్న సుజీత్ సినిమా రైట్స్ కి కూడా నెట్ ఫ్లిక్స్ భారీ డీల్ ముందు ఉంచిందట. పవర్ స్టార్ తో ఓజీ సినిమా తీసి సక్సెస్ అందుకున్నాడు సుజీత్. అతనితో నాని సినిమా చేయడం ఓ విధంగా ఈ కాంబో క్రేజీగా మారింది. ఐతే ఈ సినిమా జస్ట్ పూజా కార్యక్రమాలు మాత్రమే అయ్యాయి. సెట్స్ మీదకు వెళ్లని ఈ సినిమా డిజిటల్ రైట్స్ ని కూడా నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుందని తెలుస్తుంది. నాని సినిమా ఐతే చాలు బ్లైండ్ గా వెళ్లొచ్చు అని నెట్ ఫ్లిక్స్ ఫిక్స్ అయ్యింది. ఎందుకంటే స్వతహాగా స్టార్ గా ఎదిగిన నాని స్టోరీ సెలక్షన్స్ లో ది బెస్ట్ అనిపించుకుంటూ వస్తున్నాడు. దసరా ముందు వరకు నాని మాస్ సినిమాలు చేయలేడు అనుకున్నారు. కానీ దసరాతో ఊర మాస్ యాంగిల్ తో సూపర్ హిట్ కొట్టాడు. దసరా తర్వాత నాని సినిమాలు చూసే కోణం కూడా మారింది. ఆల్ రౌండర్ గా నాని చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి సందడి చేస్తున్నాయి.

అనౌన్స్ మెంట్ రావడమే ఆలస్యం డిజిటల్ రైట్స్ డీల్ సెట్..

అందుకే నెట్ ఫ్లిక్స్ కూడా నాని సినిమా అంటే చాలు అనౌన్స్ మెంట్ రావడమే ఆలస్యం డిజిటల్ రైట్స్ డీల్ సెట్ చేసుకుంటుంది. సుజీత్ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్తుంది. నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో వెంకట్ బోయినపల్లి ఈ సినిమా నిర్మిస్తున్నారు. సుజీత్ నాని కాంబినేషన్ సినిమాకు మొన్నటిదాకా బ్లడీ రోమియో టైటిల్ ప్రచారంలో ఉండగా లేటెస్ట్ గా గన్స్ అండ్ రోజెస్ అనే టైటిల్ పెట్టే ఆలోచనలో ఉన్నారని తెలుస్తుంది. ఈమధ్య పెద్ద సినిమాలకు సైతం ఓటీటీ రైట్స్ సేల్ అవ్వక నిర్మాతలు, ఓటీటీ సంస్థల మధ్య దూరం పెరుగుతుంది. ఐతే హీరోల ఇమేజ్ లు కొంత ఇంపాక్ట్ చూపిస్తున్నా అసలు నాని సినిమాలు ఇలా సెట్స్ మీద ఉండగానే డిజిటల్ రైట్స్ సేల్ అవ్వడం నాని స్టామినా ఏంటో ప్రూవ్ చేస్తున్నాయి. న్యాచురల్ స్టార్ ఫ్యాన్స్ అయితే ఈ విషయంలో సూపర్ హ్యాపీగా ఉన్నారు.

# వారణాసి కోసం రాజమౌళి అవతార్ స్కెచ్..?







మహేష్ రాజమౌళి ఇద్దరి కాంబినేషన్ లో వస్తున్న వారణాసి సినిమా రీసెంట్ గా వచ్చిన గ్లింప్స్ అదిరిపోయింది. సినిమా గ్లింప్స్ కోసమే రాజమౌళి ఫ్యాన్స్ కి పాస్ పోర్ట్ లు ఇచ్చి ఒక రేంజ్ లో హంగామా చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం సూపర్ స్టార్ ఫ్యాన్స్ తో హుశారెత్తేలా చేశారు. ఐతే వారణాసి గ్లింప్స్ చూసిన ఆడియన్స్ సినిమాపై మరింత అంచనాలు ఏర్పరచుకున్నారు. ఐతే జక్కన్న ప్రతి సినిమా ప్లానింగ్ ఒక రేంజ్ లో ఉంటుంది. సినిమా తీయడం కాదు దాన్ని ఎలా ప్రమోట్ చేయాలో కూడా రాజమౌళికి బాగా తెలుసు.


సెన్సేషన్ గా అవతార్ సీరీస్ లు..

ఈ క్రమంలో రాజమౌళి వారణాసి కోసం అవతార్ ని వాడుకోవాలని చూస్తున్నాడు. జేమ్స్ క్యామెరూన్ డైరెక్షన్ లో అవతార్ సీరీస్ లు సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. అవతార్ 3వ ఫ్రాంచైజ్ అవతార్ 3 ఫైర్ అండ్ యాష్ ఈ నెల 19న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రదర్శనలో వారణాసి గ్లింప్స్ కూడా రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉందట. ఇప్పటికే హాలీవుడ్ మీడియా ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ కథనాలు రాస్తుంది. అవతార్ 3లో వారణాసి గ్లింప్స్ వదులుతున్నారట. దాంతో జేమ్స్ క్యామెరూన్ సినిమాతో పాటు రాజమౌళి వారణాసికి వరల్డ్ వైడ్ గా పబ్లిసిటీ దక్కుతుంది. అవతార్ 3 ప్రదర్శించే ప్రతి స్క్రీన్ లో వారణాసి గ్లింప్స్ వేస్తారా లేదా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. ఏది ఏమైనా వారణాసికి ఈ రేంజ్ పబ్లిసిటీ అది కూడా టీజర్ కే ఇంత భారీ ప్లానింగ్ ఉందంటే ఇక సినిమాకు రాజమౌళి ఎలాంటి ప్లాన్స్ వేస్తాడన్నది ఊహించడానికే క్రేజీగా ఉంది.

2027 సమ్మర్ రిలీజ్ టార్గెట్ తో

రాజమౌళి అండ్ టీం ఈ సినిమాను అనుకున్న విధంగా పూర్తి చేయా లని చూస్తున్నారు. 2027 సమ్మర్ రిలీజ్ టార్గెట్ తో వారణాసి వస్తుంది. మహేష్ రుద్ర పాత్రలో కనిపిస్తున్న వారణాసి సినిమాలో రాము డిగా కూడా సర్ ప్రైజ్ చేస్తాడని తెలుస్తుంది. వారణాసి సినిమాలో మల యాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ప్రియాం క చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు కీరవాణి మ్యూజిక్ అందిస్తు న్నారు. వారణాసి సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన సంచారి సాంగ్ ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ తెచ్చు కోగా.. కుంభా పరిచయంగా రిలీజ్ చేసిన సాంగ్ కూడా అదిరి పోయింది. RRR తో ఇంటర్నేషనల్ ఆడియన్స్ ని మెప్పి ంచిన రాజ మౌళి ఈసారి వారణాసి సిని మాతో హాలీవుడ్ ని షేక్ చేయాలని చూస్తు న్నాడు. RRR తో ఒక సాంగ్ కే అకాడమీ అవార్డ్ రాగా ఈసారి వారణాసి కోసం చాలా పెద్ద స్కెచ్ తోనే వెళ్తున్నారని తెలుస్తుంది.

# 'జైలర్' సీక్వెలా? ప్రీక్వెలా?




సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో %-%జైలర్ 2%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తయింది. రజనీకాంత్ సహా ప్రధాన పాత్రలపై కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసారు. అయితే ఈ సినిమా జైలర్ కి సీక్వెల్ అనే ఇంతవరకూ ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మొదటి భాగంలో కొన్ని పాత్రలు ఎగ్జిట్ అవ్వడం...వాళ్ల స్థానాలను మరో నటులతో భర్తీ చేసినట్లు ప్రచారం జరిగింది. అదనంగా కొత్త స్టార్లు కూడా యాడ్ అయ్యారు. ఎస్. జె సూర్య, మిథున్ చక్రవర్తి కొత్తగా ఎంటర్ అయ్యారు.

వర్త్ వర్మ మళ్లీ దిగాడు:

కానీ తాజా సన్నివేశం చూస్తుంటే %-%జైలర్%-% కి సీక్వెల్ కాదు..ప్రీక్వెల్లా అన్న సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ప్రధానంగా మలయాళ నటుడు వినాయకన్ మళ్లీ ఎంటర్ అవ్వడంతో ఆ డౌట్ రెయిజ్ అయింది. %-%జైలర్%-% క్లైమాక్స్ లో వినాయకన్ నటించిన ( వర్మ) పాత్ర చనిపోతుంది. ఒకవేళ సీక్వెల్ అయితే గనుక చనిపోయిన పాత్ర కొనసాగదు. ప్రీక్వెల్ అయితే ఆ ఛాన్స్ కనిపిస్తుంది. వర్మ పాత్ర గతాన్ని ఇంకా లోతుగా చెప్పడానికి అవకాశం ఉంటుంది. అలాగే జైలర్ లో నటించిన మోహన్ లాల్ పేరు తొలుత ప్రచారంలోకి వచ్చినా? రెండవ భాగంలో ఆయన నటించడం లేదన్న వార్తలు వేడెక్కించాయి.

కొత్త పాత్ర? రీప్లేస్ చేస్తున్నారా:

కానీ తాజాగా మోహన్ లాల్ కూడా షూటింగ్ లో జాయిన్ అయ్యారు. కొత్తగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఓ కామి యో పాత్రకు ఎంపిక య్యారు. బాలయ్య నో చెప్పడం తో అతడి స్థానంలో సేతుపతిని తీసుకున్నారా? ఇది కొత్త పాత్ర? అన్నది క్లారిటీ లేదు. శివ రాజ్ కుమార్ కూడా షూట్ లో జాయిన్ అవుతున్నాడు. అలాగే రజనీ గత జీవితాన్ని ఈ కథలో చెప్పబోతున్నారు అన్నది మరో ఆసక్తిర విషయం. దీంతో %-%జైలర్%-% కి ప్రీక్వెల్ అన్న సందేహాలు బలపడు తున్నాయి. మరి ఈ ప్రచారంలో వాస్తవాలు తెలియాల్సి ఉంది. సినిమా మొదలైన నటి నుంచి నెల్సన్ పెద్దగా అప్ డేట్స్ కూడా ఇవ్వలేదు.

రిలీజ్ తేదీ ఇదేనా:

షూటింగ్ విషయాలు కూడా గొప్యంగా ఉంచుతున్నారు. ఓ సందర్భంలో రజనీకాంత్ రిలీజ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జూన్ లో రిలీజ్ చేస్తామన్నారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రజనీకి సరైన సమాచారం లేకుండా అలాంటి ప్రకటన చేసారని వార్తలొచ్చాయి. కానీ తాజా సమాచారం ఏంటంటే జూన్ 12న చిత్రం రిలీజ్ చేస్తున్నట్లు కోలీవుడ్ మీడియాలో కొత్త కథనాలు ఊపందు కున్నాయి. మరి ఇప్పటికైనా మేకర్స్ అసలు రిలీజ్ వివరాలు వెల్లడిస్తారేమో చూడాలి.

# రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు..

# ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు..

పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.

**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన



సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.


**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.


# ఫోన్ చూస్తే అంత ప్రమాదమా?



మా పాప వయసు ఒక సంవత్సరం. ఆరోగ్యంగా ఉంది. వ్యాక్సిన్ వేయించడానికి హాస్పిటల్‌కి వెళ్లినప్పుడు పిల్లలకు ఫోన్ ఇవ్వడం, టీవీ చూపించడం చేయొద్దని పీడియాట్రీషియన్ చెప్పారు. మా పాప ఇప్పుడిప్పుడే ఫోన్ చూస్తున్నది. ఫోన్ చూస్తే మరీ అంత ప్రమాదమా? దయచేసి సలహా ఇవ్వగలరు? ఇది మంచి ప్రశ్న. ఒకటి నుంచి మూడు సంవత్సరాల వయసులోపు పిల్లల్లో భాష బాగా అభివృద్ధి చెందుతుంది. చుట్టుపక్కల వాళ్లు మాట్లాడే మాటలు వింటూ పిల్లలు భాషను నేర్చుకుంటారు. పిల్లలు ఎన్నిసార్లు మాట్లాడటానికి ఎక్స్‌పోజ్ అయితే అంత మంచిది. దురదృష్టవశాత్తు ఈ తరం పిల్లలు వాళ్ల వయసు ఉన్న చిన్నారులతో కలిసి ఉండే సమయం తగ్గిపోతున్నది. ఫోన్, టీవీకి పరిమితమయ్యే పిల్లల్లో అర్థం చేసుకునే శక్తి తగ్గుపోతుంది. విన్న మాటలను ఏ సందర్భంలో ఎలా మాట్లాడాలన్నా గ్రహింపు శక్తిని కోల్పోతారు. సామాజిక అవగాహన పొందలేరు. అందువల్ల పిల్లల ప్రవర్తనలో విపరీత ధోరణి పెరుగుతుంది. కొందరిలో ఇది ఆటిజానికి దారితీయొచ్చు. మీ పీడియాట్రీషియన్ హెచ్చరించినట్టు.. దయచేసి పిల్లలకు ఫోన్, టీవీ అలవాటు చేయకండి. అది వ్యసనంగా మారుతుంది. చుట్టుపక్కల ఉన్న మనుషులతో మాట్లాడుతూ మాటలు నేర్చుకోవడానికి దూరమవుతారు. కాబట్టి, ఒకటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా ఎదిగేటువంటి ప్రత్యేకమైన స్థితిలో ఉండాలి. వాళ్లు నడవడం, పరుగెత్తడం చేయాలి. సమాజంలో అందరినీ పరిశీలిస్తూ ఉండాలి. ఇతరుల మాటలు, భాషను వినడం వల్ల సమాజాన్ని అర్థం చేసుకుంటారు. ఫోన్, ట్యాబ్, టీవీకి అలవాటైతే అలాంటి అవకాశాన్ని కోల్పోతారు. కాబట్టి వైద్యులు చెప్పిన సలహా పాటించండి. మీకు తెలిసిన వాళ్లకు చెప్పండి. టీవీ, ఫోన్ చూడొద్దని చెప్పి, మీరు చూస్తూ ఉంటే.. పిల్లలు మీ మాటలు అంగీకరించరు, ఆచరించరు. కాబట్టి పెద్దలు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి.

# బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లకు పనిచేసే సహజసిద్ధమైన పదార్థాలు.. రోజూ తీసుకుంటే ఎంతో మేలు..

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు మనకు భిన్న రకాల రోగాలు వస్తాయి. చాలా మందికి ఈ ఇన్‌ఫెక్షన్లతో ముందుగా జ్వరం వస్తుంది. అది తీవ్రతరం అయ్యాక మనం చికిత్స తీసుకుంటాం. డాక్టర్లు మనకు బ్యాక్టీరియా అయితే యాంటీ బయాటిక్స్, వైరస్ ఇన్‌ఫెక్షన్ అయితే యాంటీ వైరల్ మందులను ఇస్తారు. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతుంది. సూక్ష్మ క్రిములను తట్టుకునే శక్తి మనకు లభిస్తుంది. అయితే ఈ ఇన్‌ఫెక్షన్లు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ ఇన్‌ఫెక్షన్ ఏదైనా సరే మన ఇంట్లోనే ఉండే కొన్ని పదార్థాలు సహజసిద్ధమైన యాంటీ బయాటిక్స్, యాంటీ వైరల్ మందులుగా పనిచేస్తాయి. కనుక ఇన్‌ఫెక్షన్ వచ్చిన వారు డాక్టర్ ఇచ్చిన మందులతోపాటు ఆయా పదార్థాలను తీసుకోవాలి. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ నుంచి త్వరగా బయట పడవచ్చు. జ్వరం కూడా త్వరగా తగ్గిపోతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారు.



**అల్లం..**

అల్లాన్ని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే అల్లం సహజసిద్ధమైన యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అలాగే ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. కనుక ఇది ఒక్కటే అనేక ఇన్‌ఫెక్షన్లకు మందుగా పనిచేస్తుంది. అల్లంలో జింజరాల్, టర్పెనాయిడ్స్, షోగోల్స్, జెరుమ్‌బోన్, జింజరోన్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అలాగే శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తాయి. కనుక అల్లం రసంను రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీన్ని రోజుకు 2 సార్లు భోజనానికి ముందు ఒక టీస్పూన్ మోతాదులో తాగాలి. దీని వల్ల అన్ని రకాల ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల వచ్చే జ్వరం తగ్గుతుంది. అల్లం రసం తాగకపోయినా నేరుగా చిన్న అల్లం ముక్కను తీసుకుని నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

**ఉల్లిపాయలు..**

ఉల్లిపాయలను కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఉల్లిపాయలు లేకుండా అసలు కూరలను చేయరు. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. వీటిల్లో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలను సిస్టీన్ సల్ఫాక్సైడ్స్ అని పిలుస్తారు. అలాగే ఉల్లిపాయల్లో శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. ఇవన్నీ యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక రోగాలను తగ్గిస్తాయి. రోజూ భోజనంలో పచ్చి ఉల్లిపాయలను రెండు పూటలా తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఉల్లిపాయల్లో ఫైటో న్యూట్రియెంట్స్ సైతం అధికంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లపై నేరుగా పోరాటం చేస్తాయి. వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు ఉల్లిపాయలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వ్యాధులను త్వరగా తగ్గించుకోవచ్చు.

**వెల్లుల్లి, తేనె, పసుపు..**

ఉల్లిపాయల్లాగే వెల్లుల్లి కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీన్ని కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది వంటలకు చక్కని రుచి, వాసనను అందిస్తుంది. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తుంది. ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిని నేరుగా తినవచ్చు. లేదా కాస్త వేయించి కూడా తినవచ్చు. అలాగే తేనె కూడా ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగాలను నయం చేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ రెండు పూటలా ఒక టీస్పూన్ మోతాదులో తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో పసుపు కూడా అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపు కలిపి తాగుతుంటే ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. ఇలా ఆయా వంటింటి పదార్థాలు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

# లక్షల్లో వేతనాలు.. ఉంటే చాలు ఈ స్కిల్!




నేడు కృత్రిమ మేధ (ఏఐ) వాయు వేగంతో విస్తరిస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక సరికొత్త ఏఐ టూల్ పుట్టుకొస్తోంది. ప్రతి ఒక్క పనికి ఏఐ చాట్‌బాట్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి చాలా తేలిగ్గా, తక్కువ వ్యయంతో అధిక సమర్థతతో పనిచేస్తున్నాయి. నలుగురు చేయాల్సిన పని ఒక్కరితోనే పూర్తవుతోంది. దీంతో ఇప్పుడు ప్రతి ఒక్క వృత్తిలో సమర్థత పెంపులో ఏఐ నైపుణ్యం అత్యంత ఆవశ్యకంగా మారుతోంది. ఏఐ వృత్తి పరంగా, వ్యక్తిగతంగా పని విధానాలను సమూలంగా మార్చివేస్తోంది. పని ప్రదేశాన్నే కాదు జీవన విధానాలనే మార్చివేస్తున్న కృత్రిమ మేధ నైపుణ్యం.. తాజా సర్వేల్లో టాప్ స్కిల్‌గా నిలుస్తోంది. ఏఐ స్కిల్ ఉన్న నిపుణుల కోసం కంపెనీలు అన్వేషణ సాగిస్తున్నాయి. కృత్రిమ మేధపై పట్టున్న వారికి లక్షల్లో వేతనాలు ఇచ్చేందుకు కూడా వెనుకాడటంలేదు. అందుకే ఇప్పుడు కెరీర్ పరంగా ఏఐ కీలక నైపుణ్యంగా మారింది.

**మరింత విస్తరణ దిశగా**

మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్, ఓపెన్ ఏఐ వంటి పెద్ద టెక్ కంపెనీలు డేటా కేంద్రాలు, ఏఐ మౌలిక వసతులపై బిలియన్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి. ఇది రాబోయే రోజుల్లో ఏఐ రంగం మరింతగా విస్తరిస్తుందనేందుకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఇంతటి భారీ స్థాయిలో ఏఐపై పెట్టుబడులు పెడుతున్న కంపెనీలు.. వీటి నిర్వహణకు అవసరమైన మానవ వనరుల నియామకాలు అదే స్థాయిలో చేపట్టనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంటే భవిష్యత్తులో జాబ్ మార్కెట్‌లో కృత్రిమ మేధ కీలకమైన నైపుణ్యంగా మారనుంది.

**తాజా నివేదిక అంచనాలు**

ద వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'ద ఫ్యూచర్ ఆఫ్ జాబ్ రిపోర్ట్-2025' ప్రకారం.. అన్ని రంగాలను డిజిటల్ టెక్నాలజీ కమ్మేయనుంది. 2030 నాటికల్లా తమ వ్యాపారాలు పూర్తిగా డిజిటల్‌గా మారతాయని భావిస్తున్నట్లు 60 శాతం మంది పేర్కొనడం విశేషం. అత్యాధునిక సాంకేతికత ముఖ్యంగా ఏఐ అండ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ 86 శాతం, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ 58 శాతం, ఎనర్జీ జనరేషన్, స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ 41 శాతం డిజిటల్ మార్పులకు కారణం కానున్నాయి. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో ఏఐ, బిగ్‌డేటా, నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలకు భారీ డిమాండ్ ఏర్పడనుందని ఈ నివేదిక అంచనావేసింది. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో.. ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలిస్ట్‌లు, బిగ్ డేటా స్పెషలిస్ట్‌లు, ఫిన్‌టెక్ ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్ డవలపర్స్, అటానమస్ అండ్ ఈవీ స్పెషలిస్ట్‌లు తదితర ఉద్యోగాలకు డిమాండ్ నెలకొంటుందని తాజా పేర్కొంది. మరోవైపు క్లరికల్, సెక్రటేరియల్ ఉద్యోగాలు భారీగా తగ్గనున్నాయి. ముఖ్యంగా క్యాషియర్స్, టికెట్ క్లర్క్స్, డేటా ఎంట్రీ క్లర్క్స్, బ్యాంక్ టెల్లార్ కొలువుల్లో కోతపడనుంది. అత్యంత వేగంగా డిమాండ్ పెరుగుతున్న నైపుణ్యాల్లో ఏఐ అండ్ బిగ్ డేటా టాప్‌లో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ లిటరసీ నిలిచాయి. ఈ మూడు టెక్ నైపుణ్యాలతోపాటు 2025%-%2030 మధ్యకాలంలో సృజనాత్మక ఆలోచన (క్రియేటివ్ థింకింగ్) ఒత్తిళ్లను తట్టుకొనే సామర్థ్యం (రెజిలియెన్స్), సరళత్వం-చురుకుదనం (ఫ్లెక్సిబిలిటీ అండ్ ఎజిలిటీ), కుతూహలం (క్యూరియాసిటీ), జీవితాంతం నేర్చుకోవాలి అనే అభిలాష ఉన్న వారికి కంపెనీలు నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.

నిపుణుల కొరత

ఏఐ నిపుణుడిగా మారాలంటే.. ఐఐటీల్లో చదవాలి, టాప్ యూనివర్సిటీల నుంచి సర్టిఫికెట్‌లు ఉండాలి అనేది అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. ఓ వైపు ఏఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుంటే.. మరోవైపు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నిపుణులు అందుబాటులో లేరని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో మానవ వనరుల నైపుణ్యాలు, కంపెనీల అవసరాల మధ్య తీవ్ర అంతరం నెలకొంది. ఏఐ నిపుణుల కొరత తీర్చేందుకు పెద్ద ఎత్తున అప్‌స్కిల్లింగ్ చేపట్టాలని సూచిస్తున్నారు. ఏఐ రంగంలో ప్రవేశించాలనుకునే వారు వ్యక్తిగతంగా స్వీయ అసెస్‌మెంట్ చేసుకోవాలి. జాబ్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా తమలో నైపుణ్యాలు లేకుంటే వాటిని మెరుగుపరచుకునే దిశగా ప్రయత్నం చేయాలి. మొదట యూట్యూబ్ తదితర ఆన్‌లైన్ మార్గాల ద్వారా ప్రాథమిక అవగాహన పెంచుకోవాలి. ఆ తర్వాత బేసిక్ ఆన్‌లైన్ షార్ట్‌టర్మ్ కోర్సుల ద్వారా ప్రాథమిక అంశాలు నేర్చుకోవచ్చు. స్వయం, ఎన్‌పీటీఈఎల్ తదితర మార్గాల ద్వారా ఐఐటీలు వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్ అందిస్తున్న ఉచిత కోర్సుల ద్వారా ఏఐపై పట్టు పెంచుకొని జాబ్ మార్కెట్‌లో అవకాశాల కోసం అన్వేషించొచ్చు!!

